# వినాయక వ్రతకల్పం

## ప్రత్యేక సంచిక

వార్త

సెప్టెంబరు, 2024










# 'సంఘీ' భావం



## మట్టి ప్రతిమలే పర్యావరణ హితం

వినాయకుడు అంటేనే పర్యావరణ హితంగా పేర్కొంటారు. వినాయకచవితిని పర్యావరణ పరిరక్షణకు సన్నితంగా జరుపుకుంటారు. ఏ దేవుడి పూజలో కూడా లేని విధంగా వినాయకచవితిలో అనేక రకాల చెట్ల ఆకులు, పూలు, మట్టితో చేసిన వినాయకుడి ప్రతిమను ఉపయోగిస్తారు. మట్టితోనే వినాయకుడిని పూజించాలని శాస్త్రాలు చెబుతున్నాయి. అయితే సమాజంలో వచ్చిన మార్పులతో ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ అనే విషతుల్యమైన పదార్థంతో భారీ విగ్రహాలను తయారుచేస్తున్నారు. ఇలాంటి చర్యలు శాస్త్రానికి విరుద్ధమే కాకుండా ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ వల్ల పర్యావరణానికి కలిగే నష్టం మోతాదు కూడా అధికంగానే ఉంటుంది. వినాయకుడి పేరు వినగానే పసిబిడ్డల నుంచి పండు ముసలి వరకు ఒక చైతన్యం ఆవహిస్తుంది. ఇంట్లోనే కాకుండా బయటకూడా విగ్రహాలను ఏర్పాటుచేసి పూజలు చేయడం, నిమజ్జనం వంటి కార్యక్రమాలను కొనసాగిచడం ద్వారా సమాజహితం కూడా ఇందులో కలసి ఉంది. ఆకాశం నుంచి వాయువు, వాయువు నుంచి అగ్ని, అగ్ని నుంచి నీరు ఏర్పడ్డాయి. నీటి నుంచి భూమి ఏర్పడింది. భూమి ఒక జడపదార్థం. నీరు ప్రాణాధార శక్తి. జడపదార్థమైన భూమి చైతన్యంతో కూడుకున్న నీటితో చేరినప్పుడు ప్రాణశక్తి ఏర్పడుతుంది. ఈ రెండింటి కలయిక ద్వారా ఆహార పదార్థాలు, పంటలు, ఔషధాలు మనకు అందుబాటులోకి వస్తాయి. ఈ శాస్త్రాన్ని పరగణనలోకి తీసుకుని భూమిలోని సారవంతమైన చెరువుల్లోని బంకమట్టి, ప్రవహిస్తున్న నీటిని కలపడం ద్వారా వినాయక ప్రతిమలను తయారు చేస్తారు. మట్టి గణపతినే పూజించాలని యోగశాస్త్రం కూడా స్పష్టం చేస్తోంది. మానవ శరీరంలో ఉండే షట్చక్రాల్లో మొదటిది మూలాధార చక్రం. ఇది వెన్నుపూస ప్రారంభంలో ఉంటుంది. యోగశాస్త్రం ప్రకారం మూలాధార చక్రానికి అధిష్ఠాన దేవత గణపతి. మూలాధారం పృథ్వీతత్వం కలిగి ఉంటుంది. పృ్వ అంటే భూమి కాబట్టి దీనికి సంకేతంగా మట్టితో విగ్రహాన్ని చేసి, మూలాధారానికి అధిదేవత అయిన గణపతిని అర్పించడం వల్ల భగవంతుడి అనుగ్రహం లభిస్తుందని శాస్త్రాలు స్పష్టం చేస్తున్నాయి, మట్టితో చేసే విగ్రహం పంచభూతాల సమాహారం. మట్టి ప్రతిమను పూజించడం ద్వారా పంచభూతాలను, వాటి అధిష్టాన దేవతలకు ప్రమాణం చేసినట్లు అవుతుంది. ఈ ప్రయోజనం ఇతర పదార్థాల తో చేసే గణపతి విగ్రహాల వల్ల కలగదు. ఏ తత్వాలతో ఒక వస్తువు ఏర్పడుతుందో, తన జీవితకాలం పూర్తయిన తరువాత ఆ తత్వాలలోనే అది లయంఅవుతుంది. ఇది సృష్టి ధర్మం. వినాయక విగ్రహాన్ని నీళ్లలో కలపడం ద్వారా ఆ విగ్రహంలో ఉన్న పంచతత్వాలు క్రమంగా వాటిలో లీనం అవుతాయి. మట్టి అంటే పవిత్రం. అంతులేని ఔషధతత్వం ఉన్న ఒక పదార్థం. అలాంటి మట్టితోనే వినాయక ప్రతిమను తయారుచేయాలి. ఏ కార్యమైనా, పూజాలు అయినా నియమం ప్రకారం చేయాలని ఆధ్యాత్మిక శాస్త్రాలు స్పష్టం చేస్తున్నాయి. మట్టితో చేసిన విగ్రహాలు నీటిలో వెంటనే కరిగిపోతాయి, దీనివల్ల పర్యావరణపరంగా అనేక ప్రయోజనాలు కలుగుతాయి. ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ నీటిలో కరిగే గుణం ఉండదు. చెరువుల్లో వీటి వల్ల కలిగే సమస్యను నివారిం చేందుకు బుల్‌డోజర్ వంటి యంత్రాలను వాటిపై ఉపయోగించి ధ్వంసం చేస్తారు. ఇది దేవతా విగ్రహాలకు తీవ్రమైన అవమానంగా భావించాల్సి ఉంటుంది. అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు చేసి వినాయక ప్రతిమలను ఈ విధంగా ధ్వంసం చేయడం శాస్త్ర విరుద్ధం. దేవతను ఆరాధించే సమయంలోను, నిమజ్జనం చేసేటప్పుడు అదే భక్తి భావాన్ని కలిగి ఉండాలన్నది శాస్త్ర నియమం. విగ్రహాల ను విషతుల్యమైన పదార్థాలు, హానీకరమైన రసాయన రంగులతో తయారుచేస్తున్నారు. వీటిని పూజించడం వల్ల ఏమాత్రం ప్రయోజనం ఉండదు. పైగా ఇవి పర్యావరణాన్ని నాశనం చేస్తాయి. దీనివల్ల చెరువుల్లో చేపలు, వివిధ రకాల జీవాలు ప్రాణాలు కోల్పోతాయి. ప్రాణాధారమైన నీరు వీటివల్ల ప్రాణాంతక ద్రవంగా మారుతుంది. ఈ నీరు తాగినా, పంటచేలకు వాడినా ప్రతికూల ఫలితాలు లభిస్తాయి. 50 అడుగులు, 90 అడుగుల విగ్రహాలను ఏర్పాటు చేయడం ప్రస్తుతం కొనసాగుతోంది. ఎంత ఎత్తు విగ్రహం చేస్తే అంత ప్రయోజనం ఉంటుం దని ఏ శాస్త్రంలోనూ లేదు. ఇళ్లలో చిన్నచిన్న ప్రతిమలు పెడితే, కాలనీల్లో సుమారు 5 నుంచి 10 అడుగుల వరకు విగ్రహాలను ఏర్పాటుచేయడం సర్వసాధారణం. అయితే అందుకు భిన్నమైన పద్ధతులను అవలంభిస్తున్నారు. పండుగను పండగలాగే చేసుకోవాలి. ఉత్సవాలు సమాజానికి హితంగా ఉండాలి. నిమజ్జనం సమయంలో భక్తిభావంతో ఉండాలి. కొందరు మద్యం సేవించి నిమజ్జనంలో పాల్గొంటున్నారు. మహోన్నతమైన హిందూ సంస్కృతిని, సాంప్రదాయాన్ని పట్టించుకోవడం లేదు. వినాయక చవితి మనదేశంతో పాటు అనేక దేశాల్లో ఘనంగా నిర్వహిస్తున్నారు. అక్కడ పూజలు, భజనలు ఎంతో భక్తిభావంతో కొనసాగుతున్నాయి. అయితే ఈ పండగకు నిలయమైన మన దేశంలో కొన్ని సందర్భాల్లో హద్దులు మీరుతున్న ఘటనలు ఇబ్బందికరంగా మారుతున్నాయి. గతంలో చవితి పందిళ్లలో సాంస్కృతిక కార్యక్ర మాలు నిర్వహించేవారు. హరికథ, బుర్రకథ, పురాణాలకు సంబంధించిన నాటకాలు, ఒగ్గు కథలు వంటివి ఆసక్తికరంగా చూపించేవారు. ఉదయం పూట పూజలు నిర్వహించి ప్రసాదాలను పంచి పెట్టేవారు. కుటుంబ సమేతంగా పందిళ్ల కింద కూర్చొని సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించే వారు. దీనివల్ల ఆహ్లాద కరమైన వాతావరణం కనిపించేది. ప్రస్తుతం అందుకు భిన్నమైన వాతావరణం కొన్ని పందిళ్లలో కనిపిస్తోంది. దీనిని కట్టడి చేసి పూర్వ వైభవం తీసుకురావడానికి పందిళ్ల నిర్వాహకులు, గణేష నిమజ్జన సమితి పెద్దలు కృషి చేయాల్సిన అవసరం ఉంది.

**– డాక్టర్ గిరీష్‌కుమార్ సంఘీ**

# విషయ సూచిక


♣ శ్రీ వినాయక వ్రతకల్పం...5

♣ వరసిద్ధి వినాయక పూజా ప్రారంభం..8

♣ ఏకవింశతి పత్రి పూజ..10

♣ శ్రీ గణపతి అష్టోత్తర శతనామావళి...11

♣ శ్రీ గణేశ ప్రార్థన....14

♣ వినాయకుని దండకము....15

♣ విఘ్నేశ్వరుని మంగళహారతులు...16

♣ వినాయకోత్పత్తి....18

♣ విఘ్నేశాధిపత్యము...19

♣ విఘ్నేశ్వరుని కళ్యాణం...22

♣ సంకట నాశన (సంకటహర). ...23

♣ గౌరీపుత్రం ప్రణవ స్వరూపం....24

♣ 21 రకాల పత్రాలు-ఔషధ గుణాలు..26

♣ సత్యప్రమాణాల స్వామి కాణిపాకం...28

♣ స్వయంభూ 'శ్వేతార్క గణపతి'..30

# శ్రీ వినాయక వ్రతకల్పం

**ప**సుపు, కుంకుమ, వినాయక ప్రతిమ, అగరువత్తులు, హారతి కర్పూరం, అక్షతలు, బియ్యం, దీపంకుందులు, వత్తులు, అగ్గిపెట్టె, ఆవునేయి లేదా నువ్వుల నూనె, పంచామృతం



## శ్రీ విఘ్నేశ్వర పూజా ద్రవ్యములు

(ఆవుపాలు, పెరుగు, నేయి, తేనె, పంచదార), తమలపాకులు, పోకచెక్కలు, పువ్వులు, పళ్ళు, వస్త్రం, యజ్ఞోపవీతం, గంధం, పంచపాత్ర, ఉద్ధరిణి, పళ్ళెం, గరిక, కొబ్బరికాయలు, నైవేద్య పదార్థములు, పత్రి, పాలవెల్లి.

## నైవేద్యం

ఉండ్రాళ్లు-21, వడపప్పు, పానకం, అటుకులు, కొబ్బరి, ఆహార పదార్థాలు.

మట్టితో చేసిన గణపతి విగ్రహాన్ని పూజించడంవలన కరువు కాటకాలు రాకుండా పంటలు సమృద్ధిగా పండుతాయని ప్రతీతి. వ్యవసాయ అభివృద్ధి కలుగుతుంది.

బంగారు గణపతి ప్రతిమ ఐశ్వర్యాభివృద్ధిని, వెండి ప్రతిమ ఆయురారోగ్యాన్నీ, రాగి ప్రతిమ సంకల్ప సిద్ధిని, శిలా ప్రతిమ మోక్ష, జ్ఞానాలను అనుగ్రహిస్తాయని పురాణాలు చెబుతున్నాయి.

## గణేశుని పూజ

*(ముందుగా పీట మీద ముగ్గువేసి, బియ్యం వేసి, దాని మీద వినాయకుడి బొమ్మను ఉంచాలి. పైన పాలవెల్లి కట్టాలి. పసుపుతో వినాయకుణ్ణి చేయాలి. పూజ చేసేవాళ్లు బొట్టు పెట్టుకుని, దీపారాధన చేసి వినాయకునికి నమస్కరించి పూజ ప్రారంభించాలి.*

*ముందుగా పసుపుతో చేసిన వినాయకుణ్ణి పూజించాలి.*

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః

**దీపారాధన**: ఈ క్రింది శ్లోకాన్ని చదువుతూ దీపాన్ని వెలిగించి, దీపం కుందివద్ద అక్షతలు ఉంచి నమస్కరించాలి.

శ్లో ॥ భోదీపదేవి రూపస్త్యం, కర్మసాక్షి హ్యావిఘ్నకృత్।
యావత్పూజాం కరిష్యామి తావత్వం సిద్ధిదో భవ॥
దీపారాధన ముహూర్తస్తు సుముహూర్తోస్తు॥

**పరిశుద్ధి :** *(పంచపాత్రలోని నీటిని ఉద్ధరిణి (చెంచా)తో తీసుకుని కుడిచేతి బొటనవేలు, మధ్య, ఉంగరపు వేళ్ళతో నీటిని ఈ కింది మంత్రం చెబుతూ తలపై చల్లుకోవాలి)*

అపవిత్రః పవిత్రో వా సర్వావస్థాంగతోపి వా।
యస్మరేత్ పుండరీకాక్షం సబాహ్యాంతరశ్శుచిః
పుండరీకాక్ష, పుండరీకాక్ష, పుండరీకాక్షాయ నమః

**శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు**

### శ్రీ గణేశాయ నమః

శ్లో ॥ శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం ।
ప్రసన్నవదనం ధ్యాయేత్సర్వ విఘ్నోపశాన్తయే ॥
అగజానన పద్మార్కం గజానన మహర్నిశం ।
అనేక దన్తం భక్తానాం యేకదన్త ముపాస్మహే ॥

### *శ్రీ గణేశ షోడశ నామ ప్రతిపాదక శ్లోకాః*

శ్లో ॥ సుముఖశ్చైకదన్తశ్చ కపిలో గజకర్ణకః
లంబోదరశ్చ వికటో విఘ్నరాజో గణాధిపః
ధూమకేతుర్గణాధ్యక్షః ఫాలచంద్రో గజాననః
వక్రతుండః శూర్పకర్ణో హేరమ్బస్కన్దపూర్వజః
షోడశైతాని నామాని యః పఠేత్ శృణుయాదపిః
విద్యారమ్భే వివాహే చ ప్రవేశే నిర్గమే తథా,
సంగ్రామే సర్వకార్యేషు విఘ్నస్తస్య నజాయతే ॥



**విద్యార్థులు తమ పాఠ్యపుస్తకాలు, పెన్ను, పెన్సిల్, వ్యాపారులైతే వారి వ్యాపార లెక్కల పుస్తకాలు, ఏ వ్యాపారం చేస్తుంటే ఆ వస్తువులు.. వీటికి గంధం, బొట్టు పెట్టి దేవుడి దగ్గర వుంచాలి. పూజానంతరం అక్షతలు వాటిపై వేసి నమస్కరించాలి.**

ఓం కేశవాయ స్వాహా
నారాయణాయ స్వాహా,
మాధవాయ స్వాహా

*(అని 3 సార్లు తీర్థం పుచ్చుకోవాలి)*

గోవిందాయ నమః
విష్ణవే నమః
మధుసూదనాయ నమః
త్రివిక్రమాయ నమః
వామనాయ నమః
శ్రీధరాయ నమః
హృషీకేశాయ నమః
పద్మనాభాయ నమః
దామోదరాయ నమః
సంకర్షణాయ నమః
వాసుదేవాయ నమః
ప్రద్యుమ్నాయ నమః
అనిరుద్ధాయ నమః
పురుషోత్తమాయ నమః
అధోక్షజాయ నమః
నారసింహాయ నమః
అచ్యుతాయ నమః
జనార్ధనాయ నమః
ఉపేంద్రాయ నమః
హరయే నమః
శ్రీకృష్ణాయ నమః

*(అని కేశవ నామాలు చెప్పుకోవాలి.)*

శ్లో ॥ ఉత్తిష్ఠంతు భూత పిశాచాః! ఏతే భూమి భారకాః
ఏతేషామవిరోధేన! బ్రహ్మకర్మ సమారభే!

ఓం భూః ఓం భువః ఓగ్ం సువః ఓం మహః ఓం జనః
ఓం తపః ఓగ్ం సత్యం ఓం తత్స వితుర్వరేణ్యం భర్గోదేవస్య
ధీమహి ధియోయోనః ప్రచోదయాత్॥
ఓ మాపో జ్యోతి రసోమృతం బ్రహ్మ భూర్భువస్సు రోమ్ ॥

**సంకల్పము :** మమ ఉపాత్త సమస్త దురితక్షయ ద్వారా శ్రీ పరమేశ్వర ముద్దిశ్య శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం శుభే శోభనే ముహూర్తే శ్రీ మహావిష్ణో రాజ్ఞయా ప్రవర్తమానస్య అద్య బ్రహ్మణః ద్వితీయ పరార్థే శ్వేత వరాహకల్పే వైవస్వత మన్వంతరే కలియుగే ప్రథమ పాదే జంబూద్వీపే భరత వర్షే భరత ఖండే మేరోః దక్షిణ దిగ్భాగే శ్రీశైలస్య ఈశాన్య ప్రదేశే కృష్ణా గోదావర్యోః మధ్యదేశే స్వగృహే (సొంత ఇల్లు కానివారు వాసగృహే అని చెప్పుకోవాలి) సమస్త దేవతా బ్రాహ్మణ హరిహర సన్నిధౌ అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన శ్రీ క్రోధి నామ సంవత్సరే దక్షిణాయనే వర్ష ఋతౌ భాద్రపద మాసే శుక్లపక్షే చవితి తిథౌ శని వాసరే శుభ నక్షత్రే శుభ యోగే శుభకరణ ఏవంగుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ, శ్రీమాన్ గోత్రః................... *(గోత్రం చెప్పుకోవాలి)*



నామధేయః.......... *(యజమాని తన పేరు చెప్పుకోవాలి)* శ్రీమతః గోత్రస్య.......... నామధేయస్య, ధర్మపత్నీ సమేతస్య మమ సకుటుంబస్య క్షేమ స్థైర్య విజయ అభయ ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధ్యర్థం, ధర్మార్థ కామమోక్ష చతుర్విధ ఫలపురుషార్థ సిద్ధ్యర్థం, సకల ధన కనక విద్యా ప్రాప్త్యర్థం, వస్తు, వాహన సమృద్ధ్యర్థం సర్వాభీష్ట ఫల సిద్ధ్యర్థం, పుత్రపౌత్రాభి వృద్ధ్యర్థం, శ్రీ గణపతి దేవతా ముద్దిశ్య
శ్రీ గణపతి దేవతా ప్రీత్యర్థం కల్పోక్త ప్రకారేణ యావచ్ఛక్తి ధ్యానావాహనాది షోడశోపచార పూజాం కరిష్యే॥

*(కుడిచేతి ఉంగరపు వేలిని నీటిలో ముంచవలెను)*

తదంగ కలశ పూజాం కరిష్యేః

*(మళ్లీ కుడిచేతి ఉంగరపు వేలిని నీటిలో ముంచవలెను)*

*(కలశాన్ని గంధం, పుష్పములు, అక్షతలతో పూజించి కలశముపై కుడిచేతిని ఉంచి, కింద శ్లోకం చెప్పుకోవాలి)*

శ్లో ॥ కలశస్య ముఖే విష్ణుః కంఠేరుద్ర సమాశ్రితః
మూలేతత్రస్థితో బ్రహ్మ మధ్యే మాతృగణా స్మృతాః
కుక్షౌతు సాగరాః సర్వేసప్త ద్వీపా వసుంధరా!
ఋగ్వేదోధయజుర్వేదస్సా మవేదో హ్యథర్వణః
అంగైశ్చసహితాస్స ర్వే కలశాంబు సమాశ్రితః

గంగే చ యమునే చైవ గోదావరి సరస్వతి !
నర్మదే సింధు కావేరి జలేస్మిన్ సన్నిధిం కురు ॥

అయాంతు శ్రీ గణపతి పూజార్థం దురితక్షయ కారకాః
కలశోదకేన దేవమాత్మానం పూజాద్రవ్యాణి చ సంప్రోక్ష్యః
*(కలశమునందలి నీటిని శిరస్సు పై చల్లుకొని పూజా ద్రవ్యములపై చల్లవలెను)*

గణానాంత్వా గణపతిగ్ం హవామహే కవిం కవీనా
ముపమశ్రవస్తవం జ్యేష్ఠరాజం బ్రహ్మణా బ్రహ్మణాస్పత
అనసృణ్వనూతిభిస్సీ దసాదనం



*(పసుపుతో గణపతిని చేసి తమలపాకుపై ఉంచి కుంకుమతో బొట్టు పెట్టాలి. పసుపు విఘ్నేశ్వరుని కింది విధంగా పూజించాలి)*

శ్రీ మహాగణాధిపతయే నమః ధ్యాయామి ధ్యానం సమర్పయామి (నమస్కరించవలెను)
ఆవాహయామి ఆవాహనం సమర్పయామి
*(నీటిని చల్లవలెను)*
పాదయోః పాద్యం సమర్పయామి *(మరల నీటిని చల్లవలెను)*
ఔపచారిక స్నానం సమర్పయామి
*(నీటిని చల్లవలెను)*
స్నానానంతర ఆచమనీయం సమర్పయామి
*(నీటిని చల్లవలెను)*
వస్త్రం సమర్పయామి
*(దూదితో చేసిన వస్త్రం లేదా పుష్పం ఉంచాలి)*
గంధాన్ ధారయామి *(గంధమును చల్లవలెను)*
గంధస్యోపరి అలంకరణార్థం అక్షతాన్ సమర్పయామి
*(అక్షతలు చల్లవలెను)*

**పుష్పై పూజయామి**

(ఈ కింది నామాలు చదువుతూ పుష్పములతో పూజ చేయవలెను)
ఓం సుముఖాయ నమః ఓం ఏకదంతాయ నమః ఓం కపిలాయ నమః ఓం గజకర్ణకాయ నమః ఓం లంబోదరాయ నమః ఓం వికటాయ నమః ఓం విఘ్నరాజాయ నమః ఓం గణాధిపాయనమః ఓం ధూమకేతవేనమః ఓం గణాధ్యక్షాయ నమః ఓం ఫాలచంద్రాయ నమః ఓం గజాననాయ నమః ఓం వక్రతుండాయ నమః ఓం శూర్పకర్ణాయ నమః ఓం హేరంబాయ నమః ఓం స్కంధ పూర్వజాయ నమః ఓం మహాగణాధిపతయే నమః
నానా విధ పరిమళ పత్రపుష్పాణి సమర్పయామి.
*(పుష్పాలతోను, పత్రితోనూ పూజించవలెను)*
ధూపం ఆఘ్రాపయామి *(అగరువత్తిని వెలిగించవలెను)*
దీపం దర్శయామి *(దీపమును చూపవలెను)*
నైవేద్యం సమర్పయామి
*(బెల్లం ముక్కను నైవేద్యం పెట్టాలి)*
ఓం భూర్భువస్సువః తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహిః ధియోయోనః ప్రచోదయాత్॥ సత్యం త్వరేన పరిషించామి అమృతమస్తు అమృతోపస్తరమసి
*(అని చెప్పి నైవేద్యముపై చుట్టూ నీటిని తిప్పి నైవేద్యంపై నీటిని చిలకరించి ఎడమ చేతితో కుడి చేతిని పట్టుకొని, కుడి చేతితో నైవేద్యాన్ని గణాధిపతికి చూపిస్తూ ఈ క్రింది మంత్రాలు చెప్పుకోవలెను.*
ఓం ప్రాణాయ స్వాహా,
ఓం అపానాయ స్వాహా,
ఓం వ్యానాయ స్వాహా,
ఓం ఉదానాయ స్వాహా,
ఓం సమానాయ స్వాహా,
ఓం బ్రహ్మణే స్వాహా
శ్రీ మహాగణాధిపతయే నమః
యథాభాగం గుడం నివేదయామి
*(బెల్లం ముక్కను నివేదించాలి)*
మధ్యే మధ్యే పానీయం సమర్పయామి
*(నీటిని చల్లవలెను)* తాంబూలం సమర్పయామి



*(తాంబూలం ఉంచవలెను)*
ఆచమనీయం సమర్పయామి *(నీటిని చల్లవలెను)*
ఆనంద కర్పూర నీరాజనం దర్శయామి
*(కర్పూరమును వెలిగించాలి)*

శో॥ వక్రతుండ మహాకాయ కోటిసూర్య సమప్రభ ।
అవిఘ్నంకురుమే దేవ సర్వ కార్యేషు సర్వదా ॥

శ్రీ మహాగణాధిపతయే నమః ఆత్మప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి. గణాధిపతిః సుప్రీతః సుప్రసన్నో వరదో భవతు. మమ ఇష్టకామ్యార్థ ఫలసిద్ధ్యర్థం గణాధిపతి ప్రసాదం శిరసా గృహ్ణామి
*(గణపతికి పూజ చేసిన అక్షతలను తీసుకొని శిరస్సున ఉంచుకొనవలెను)*

శ్రీ మహాగణాధిపతిం యథాస్థానం ప్రవేశయామి (పసుపు గణపతిని తూర్పుకు జరిపి మరల యథాస్థానంలో పెట్టాలి)



# వరసిద్ధి వినాయక పూజా ప్రారంభం

కేశవ నామాలు చెప్పుకుని *(పువ్వులు, అక్షతలు చేతిలో తీసుకొని గణపతి పాదాలను వాటితో పట్టుకుని ఈ క్రింది మంత్రాన్ని చదవాలి)*

ప్రాణ ప్రతిష్టః ఓమ్ అసునీతే పునరస్మాను చక్షుఃపునః ప్రాణ మిహనో దేహి భోగమ్ । జ్యోక్పశ్యేమ సూర్యముచ్చరంత మనుమతే మృడయానస్వస్తి। అమృతం నై ప్రాణాః। ప్రాణానేవ యథాస్థాన మువహ్వయతే ॥ స్వామిన్ సర్వజగన్నాథ యావ త్పూజావసానకమ్। తావత్వం ప్రతిభావేన ప్రతిమేస్మిన్ సన్నిధిం కురు॥ సాంగం సాయుధం సవాహనం సశక్తిం పత్నీ పుత్రం పరివార సమేతం శ్రీ సిద్ధివినాయక స్వామిన్ ఆవాహితో భవ, స్థాపితో భవ, సుముఖోభవ, సుప్రసన్నో భవ, వరదో భవ, స్థిరాసనం కురు, ప్రసీదః ప్రసీదః ప్రసీద॥

**ధ్యానమ్ :** *(పువ్వులు, అక్షతలు చేతితో పట్టుకుని గణపతికి నమస్కరిస్తూ ఈ క్రింది ప్రార్థన చేసిన తరువాత ఆయన పాదాల వద్ద ఉంచాలి)* ఓం భవసంచిత పాపౌఘ విధ్వంసన విచక్షణం। విఘ్నాంధకారభాస్వంతం విఘ్నరాజ మహం భజే॥ ఏకదంతం శూర్పకర్ణం గజవక్త్రం చతుర్భుజం। పాశాంకుశధరం దేవం ధ్యాయేత్సిద్ధి వినాయకమ్॥ ఉత్తమం గణనాథస్య వ్రతం సంపత్కరం శుభం॥ భక్తాభీష్టప్రదం తస్మాత్ ధ్యాయేత్తం విఘ్ననాయకమ్॥ ధ్యాయేద్గజాననం దేవం తప్తకాంచన సన్నిభం। చతుర్భుజం మహాకాయం సర్వాభరణ భూషితం॥ శ్రీ సిద్ధిబుద్ధి సమేత సిద్ధివినాయక స్వామినే నమః ధ్యాయామి.

**ఆవాహనమ్ :** *(పువ్వులు, అక్షతలు చేతితో పట్టుకుని గణపతికి నమస్కరిస్తూ ఈ క్రింది శ్లోకాన్ని చదివిన తరువాత ఆయన పాదాలవద్ద ఉంచాలి)* అత్రాగచ్ఛ జగద్వంద్య సురరాజార్చితేశ్వర। అనాథనాథ సర్వజ్ఞ గౌరీగర్భ సముద్భవ॥ శ్రీ సిద్ధిబుద్ధి సమేత సిద్ధి వినాయకస్వామినే నమః ఆవాహయామి॥

**ఆసనమ్ :** *(పువ్వులు, అక్షతలు చేతితో పట్టుకుని గణపతికి నమస్కరిస్తూ ఈ క్రింది శ్లోకాన్ని చదివిన తరువాత ఆయన పాదాల వద్ద ఉంచాలి)*

**మౌక్తికైః** పుష్పరాగైశ్చ నానారత్నైర్విరాజితం! రత్నసింహాసనం చారు ప్రీత్యర్థం ప్రతిగృహ్యతామ్॥ శ్రీ సిద్ధిబుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమః నవరత్నఖచిత సింహాసనార్థ పుష్పాక్షతాన్ సమర్పయామి॥

**పాద్యమ్ :** *(పుష్పంతో కలశంలోని నీటిని గణపతి పాదాలపై కొద్దికొద్దిగా చల్లాలి)* గజవక్త్ర నమస్తేస్తు సర్వాభీష్ట ప్రదాయక। భక్త్యాపాద్యం మయాదత్తం గృహాణ ద్విరదానన॥

శ్రీ సిద్ధిబుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమః తమ పాదయోః పాద్యం సమర్పయామి॥

**అర్ఘ్యమ్ :** *(పుష్పంతో కలశంలోని నీటిని గణపతి పాదాలపై కొద్దికొద్దిగా చల్లాలి)* గౌరీపుత్ర! నమస్తేస్తు శంకర ప్రియనందన! గృహాణార్ఘ్యం మయాదత్తం గంధపుష్పాక్షతైర్యుతం॥ శ్రీసిద్ధిబుద్ధిసమేత సిద్ధి వినాయక స్వామినే నమః హస్తయోః అర్ఘ్యం సమర్పయామి॥

**ఆచమనీయమ్ : (పుష్పంతో కలశంలోని నీటిని గణపతి పాదాలపై కొద్దికొద్దిగా చల్లాలి)** అనాథనాథ సర్వజ్ఞ గీర్వాణ వరపూజితః గృహాణాచమనం దేవః తుభ్యం దత్తం మయా ప్రభో॥ శ్రీ సిద్ధిబుద్ధిసమేత సిద్ధి వినాయకస్వామినే నమః ముఖే ఆచమనీయం సమర్పయామి ॥



**మధుపర్కం :** *(గణపతికి మధుపర్కం సమర్పించాలి)* దధిక్షీర సమాయుక్తం మధ్వాజ్యేన సమన్వితం॥మధుపర్కం గృహాణేదం గజవక్త్ర నమోస్తుతే॥ శ్రీ సిద్ధిబుద్ధి సమేత సిద్ధివినాయక స్వామినే నమః మధుపర్కం సమర్పయామి. పంచామృత స్నానమ్ *(పంచామృతాలతో ఈ క్రింది చెప్పిన వరుసలో గణపతికి అభిషేకం చేయాలి)*

**పాలు:** ఓం ఆప్యాయస్వ సమేతుతే విశ్వత స్సోమవృషిణయం। భవా వాజస్య సంగథే॥ శ్రీ సిద్ధిబుద్ధిసమేత సిద్ధి వినాయక స్వామినే నమః క్షీరేణ స్నపయామి॥

**పెరుగు :** ఓం దధిక్రావుణ్ణో ఆకారిషం। జిష్ణోరశ్వస్య వాజినః సురభినో ముఖాకరత్। ప్రణ ఆయూగ్ంషి తారిషత్॥ శ్రీ సిద్ధిబుద్ధిసమేత సిద్ధివినాయకస్వామినే నమః దధ్నా స్నపయామి॥

**నేయి :** ఓం శుక్రమసి జ్యోతిరసి తేజోసి దేవోవస్స వితోత్పునా త్వచ్ఛిద్రేణ పవిత్రేణ వసో స్సూర్యస్యరశ్మిభిః॥ శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమః ఆజ్యేన స్నపయామి ॥

**తేనె :** ఓం మధువాతా ఋతాయతే। మధుక్షరంతి సింధవః మాధ్వీర్నస్సంత్వోషధీ!। మధునక్తముతోషసి మధుమత్పార్థివగ్ం రజః। మధుద్యైరస్తునః పితా। మధుమాన్నో వనస్పతిర్మధుమాగ్ం అస్తుసూర్యః మాధ్వీర్గావో భవంతునః॥ శ్రీ సిద్ధిబుద్ధి సమేత సిద్ధి వినాయకస్వామినే నమః మధునా స్నపయామి ॥

**పంచదార :** ఓం స్వాదుఃపవస్వ దివ్యాజన్మనే। స్వాదు రింద్రాయ సుహవీతు నామ్నే। స్వాదుర్మిత్రాయ వరుణాయ వాయవే। బృహస్పతయే మధుమాగ్ం అదాభ్యః శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమః శర్కరేణ స్నపయామి॥

***(మిగిలిన పంచామృతాలన్నింటినీ ఈ క్రింది శ్లోకం చెబుతూ అభిషేకం చేయాలి)*** స్నానం పంచామృతైర్దేవ గృహాణ గణనాయక। అనాథనాథ! సర్వజ్ఞ గీర్వాణ గణపూజిత॥ శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమః పంచామృత స్నానం సమర్పయామి.

**ఫలోదకమ్**

(కొబ్బరినీటితో అభిషేకం చేయాలి) యాః ఫలినీర్యా ఫలాపుష్పాయాశ్చ పుష్పిణీః। బృహస్పతి ప్రసూతాస్తానో ముంచన్త్వగ్ంహసః॥ శ్రీ సిద్ధిబుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమః ఫలోదకేన స్నపయామి॥



**శుద్ధోదకమ్**

***(ఈ క్రింది శ్లోకంతో కలశంలోని నీటితో అభిషేకంచేయాలి. ఇక్కడ గణపతి ఉపనిషత్తు,పురుషసూక్త, నమకచమకాదులతో యథాశక్తి అభిషేకం చేయవచ్చు)*** గంగాది సర్వతీర్థేభ్య అహృతైర మలైర్జలైః స్నానం కురుష్వ భగవాన్ ఉమాపుత్ర నమోస్తుతే॥ శ్రీ సిద్ధిబుద్ధిసమేత సిద్ధివినాయక స్వామినే నమః శుద్ధోదకస్నానం సమర్పయామి॥ స్నానానంతరం శుద్ధాచమనీయం సమర్పయామి॥ అంటూ కలశంలోని పుష్పంతో నీటిని పళ్ళెంలో విడవాలి. తరువాత ప్రతిమను శుభ్రంగా బట్టతో తుడిచి గంధం కుంకుమలతో అలంకరించి యథా స్థానంలో ఉంచాలి.

**వస్త్రమ్**

(నూతన వస్త్రములనుగాని, పత్తితో చేసిన వస్త్ర ద్వయాన్నిగాని ఈ క్రింది శ్లోకం చదివాక గణపతి పాదాలవద్ద ఉంచాలి) రక్తవస్త్రద్వయంచారు దేవయోగ్యం చ మంగళం। శుభప్రదం గృహాణత్వం లంబోదర హరాత్మజ॥ శ్రీ సిద్ధి బుద్ధిసమేత సిద్ధివినాయక స్వామినే నమః వస్త్రయుగ్మం సమర్పయామి॥

**యజ్ఞోపవీతమ్**

(పత్తితో చేసిన యజ్ఞోపవీతాన్నిగాని, పుష్పాక్షతలనుగాని దేవుని వద్ద ఉంచాలి) రాజతం బ్రహ్మ సూత్రం చ కాంచనంచోత్తరీయకం। గృహాణ దేవ సర్వజ్ఞ భక్తానామిష్టదాయక॥ శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమః యజ్ఞోపవీతం సమర్పయామి ॥

**గంధమ్**

***(ఒక పుష్పాన్ని చందనంలో ముంచి గణపతి పాదాల వద్ద ఉంచాలి)*** చందనాగరుకర్పూర కస్తూరీ కుంకుమాన్వితం। విలేపనం సురశ్రేష్ఠ! ప్రీత్యర్థం ప్రతిగృహ్యతామ్॥ శ్రీ సిద్ధిబుద్ధి సమేత సిద్ధివినాయక స్వామినే నమః గంధాన్ ధారయామి.

**అక్షతలు**

(అక్షతలు దేవుని పాదాల వద్ద ఉంచాలి)

**అక్షతాన్ ధవళాన్ దివ్యాన్ శాలీయాన్ తండులాన్ శుభాన్।**

**గృహాణ పరమానంద శంభుపుత్ర నమోస్తుతే॥**

శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమః

అలంకరణార్థం అక్షతాన్ సమర్పయామి॥

**పుష్పమ్**

(సుగంధ పుష్పాలను దేవుని పాదాల వద్ద ఒక్కొక్క నామానికి ఒక్కొక్క పుష్పం చొప్పున అథాంగ పూజ, అష్టోత్తరాలను చెబుతూ అలంకరణ చేయాలి.

పుష్పాలు సరిపోని పక్షంలో అక్షతలతోగానీ, పత్రితోగానీ పూజించాలి. ఏకవింశతి పత్రిపూజ సమయంలో పత్రితోనే పూజించాలి. దుర్వాయుగ్మ పూజా సందర్భంలో దూర్వాలతో పూజించాలి. లేని పక్షంలో అక్షతలతో పూజించాలి)

**సుగన్ధాని చ పుష్పాణి జాజీకుందముఖాని చ**

**ఏకవింశతి పత్రాణి సంగృహాణ నమోస్తుతే॥**

**శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమః**

**పుష్పై పూజయామి ॥**

## అథాంగ పూజ

గణేశాయ నమః పాదౌ పూజయామి ।

ఏక దంతాయ నమః గుల్ఫౌ పూజయామి।

విఘ్నరాజాయ నమః జానునీ పూజయామి।

కామారిసూనవే నమః జంఘే పూజమామి।

ఆఖువాహనాయ నమః ఊరూ పూజయామి।

హేరంబాయ నమః కటిం పూజయామి।

లంబోదరాయ నమః ఉదరం పూజయామి।

గణనాథాయ నమః హృదయం పూజయామి।

స్థూలకంఠాయ నమః కంఠం పూజయామి ।

పాశహస్తాయ నమః హస్తౌ పూజయామి॥

# ఏకవింశతి పత్రి పూజ

జాజీ పత్రం పూజయామి ।
సురాగ్రజాయ నమః
గండకీ పత్రం పూజయామి ।

సుముఖాయ నమః
మాచీపత్రం పూజయామి।
గణాధిపాయ నమః
బృహతీ పత్రం పూజయామి।
ఉమాపుత్రాయ నమః
బిల్వపత్రం పూజయామి
గజాననాయ నమః
దూర్వాయుగ్మం పూజయామి
హరసూనవే నమః
దత్తూర పత్రం పూజయామి
లంబోదరాయ నమః
బదరీ పత్రం పూజయామి।
గుహాగ్రజాయ నమః
అపామార్గ పత్రం పూజయామి।
గజకర్ణకాయ నమః
తులసీ పత్రం పూజయామి ।
ఏక దంతాయ నమః
చూత పత్రం పూజయామి ।
వికటాయనమః
కరవీర పత్రం పూజయామి।
భిన్న దంతాయ నమః
విష్ణుక్రాంత పత్రం పూజయామి ।
వటవే నమః
దాడిమీ పత్రం పూజయామి ।
సర్వేశ్వరాయ నమః
దేవదారు పత్రం పూజయామి ।
ఫాలచంద్రాయ నమః
మరువక పత్రం పూజయామి ।
హేరంబాయ నమః
సింధువార పత్రం పూజయామి।
శూర్పకర్ణాయ నమః





ఇభవక్త్రాయ నమః
శమీ పత్రం పూజయామి ।
వినాయకాయ నమః
అశ్వత్థ పత్రం పూజయామి ।
సుర సేవితాయ నమః
అర్జున పత్రం పూజయామి ।
కపిలాయ నమః
అర్కపత్రం పూజయామి ।
శ్రీ గణేశ్వరాయ నమః
ఏకవింశతి పత్రై పూజయామి ॥

## దూర్వాయుగ్మ పూజ

గణాధిపాయ నమః
దూర్వాయుగ్మేన పూజయామి।
ఉమాపుత్రాయ నమః
దూర్వాయుగ్మేన పూజయామి ।
ఆఖువాహనాయ నమః
దూర్వాయుగ్మేన పూజయామి ।
ఈశపుత్రాయ నమః
దూర్వాయుగ్మేన పూజయామి ।
సర్వసిద్ధిప్రదాయ నమః
దూర్వాయుగ్మేన పూజయామి।
ఇభవక్త్రాయ నమః
దూర్వాయుగ్మేన పూజయామి ।
మూషిక వాహనాయ నమః
దూర్వాయుగ్మేన పూజయామి ।
కుమార గురవే నమః
దూర్వాయుగ్మేన పూజయామి ।



# శ్రీగణపతి అష్టోత్తర శతనామావళి

ఓం గజాననాయ నమః
ఓం గణాధ్యక్షాయ నమః
ఓం విఘ్నరాజాయ నమః
ఓం వినాయకాయ నమః
ఓం ద్వైమాతురాయ నమః
ఓం ద్విముఖాయ నమః
ఓం ప్రముఖాయ నమః
ఓం సుముఖాయ నమః
ఓం కృతినే నమః
ఓం సుప్రదీపాయ నమః
ఓం సుఖనిధయే నమః
ఓం సురాధ్యక్షాయ నమః
ఓం సురారిఘ్నాయ నమః
ఓం మహాగణపతయే నమః
ఓం మాన్యాయ నమః
ఓం మహాకాలాయ నమః
ఓం మహాబలాయ నమః
ఓం హేరంబాయ నమః
ఓం లంబకర్ణాయ నమః
ఓం హ్రస్వగ్రీవాయ నమః
ఓం మహోదరాయ నమః
ఓం మహోత్కటాయ నమః
ఓం మహావీరాయ నమః
ఓం మంత్రిణే నమః
ఓం మంగళ స్వరూపాయ నమః
ఓం ప్రమదాయ నమః
ఓం ప్రథమాయ నమః
ఓం ప్రాజ్ఞాయ నమః
ఓం విఘ్నకర్త్రే నమః
ఓం విఘ్నహంత్రే నమః
ఓం విశ్వనేత్రే నమః
ఓం విరాటత్పయే నమః
ఓం శ్రీపతయే నమః
ఓం శృంగారిణే నమః
ఓం ఆశ్రితవత్సలాయ నమః
ఓం శివప్రియాయ నమః
ఓం శీఘ్రకారిణే నమః
ఓం శాశ్వతాయ నమః
ఓం బలాయ నమః
ఓం బలోత్థితాయ నమః
ఓం భవాత్మజాయ నమః
ఓం పురాణ పురుషాయ నమః
ఓం పూష్ణే నమః
ఓం పుష్కరక్షిప్తవారిణే నమః
ఓం అగ్రగణ్యాయ నమః
ఓం అగ్రపూజ్యాయ నమః
ఓం అగ్రగామినే నమః
ఓం మంత్రకృతే నమః
ఓం చామీకర ప్రభాయ నమః
ఓం సర్వాయ నమః
ఓం సర్వోపన్యాసాయ నమః
ఓం సర్వకర్త్రే నమః
ఓం సర్వనేత్రే నమః
ఓం సర్వసిద్ధి ప్రదాయ నమః
ఓం సర్వసిద్ధయే నమః
ఓం పంచహస్తాయ నమః
ఓం పార్వతీనందనాయ నమః
ఓం ప్రభవే నమః
ఓం కుమార గురవే నమః
ఓం అక్షోభ్యాయ నమః
ఓం కుంజరాసుర భంజనాయ నమః
ఓం ప్రమోదాయ నమః
ఓం మోదకప్రియాయ నమః
ఓం కాంతిమతే నమః
ఓం ధృతిమతే నమః
ఓం కామినే నమః
ఓం కపిత్థ పనసప్రియాయ నమః
ఓం బ్రహ్మచారిణే నమః
ఓం బ్రహ్మరూపిణే నమః
ఓం బ్రహ్మ విద్యాధిపాయ నమః
ఓం విష్ణవే నమః
ఓం విష్ణుప్రియాయ నమః
ఓం భక్తజీవితాయ నమః
ఓం జితమన్మథాయ నమః
ఓం ఐశ్వర్య కారణాయ నమః
ఓం జ్యాయసే నమః
ఓం యక్షకిన్నర సేవితాయ నమః
ఓం గంగాసుతాయ నమః
ఓం గణాధీశాయ నమః
ఓం గంభీరనినదాయ నమః
ఓం వటవే నమః
ఓం అభీష్టవరదాయినే నమః
ఓం జ్యోతిషే నమః
ఓం భక్తనిధయే నమః
ఓం భావగమ్యాయ నమః
ఓం మంగళప్రదాయ నమః
ఓం అవ్యక్తాయ నమః
ఓం అప్రాకృత పరాక్రమాయ నమః
ఓం సత్యధర్మిణే నమః
ఓం సఖ్యే నమః
ఓం సరసాంబునిధయే నమః
ఓం మహేశాయ నమః
ఓం దివ్యాంగాయ నమః
ఓం మణికింకిణీ మేఖలాయ నమః

ఓం సమస్త దేవతా మూర్తయే నమః
ఓం సహిష్ణవే నమః
ఓం సతతోత్థితాయ నమః
ఓం విఘాతకారిణే నమః
ఓం విశ్వక్‌దృశే నమః
ఓం విశ్వరక్షాకృతే నమః
ఓం కళ్యాణ గురవే నమః
ఓం ఉన్మత్తవేషాయ నమః
ఓం అపరాజితే నమః
ఓం సమస్త జగదాధారాయ నమః
ఓం సర్వైశ్వర్యప్రదాయ నమః
ఓం ఆక్రాన్తచిదచిత్ప్రభవే నమః
ఓం శ్రీ విఘ్నేశ్వరాయ నమః

*(శ్రీసిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమః అష్టోత్తర శతనామ పూజాం సమర్పయామి)*



**ధూపమ్ :** *(అగరువత్తులను వెలిగించి ఆ ధూపాన్ని గణపతికి కుడి చేతితో చూపించాలి. అంతేగాని అగరువత్తులను చుట్టూ తిప్పకూడదు)*
దశాంగం గుగ్గులోపేతం సుగంధం సుమనోహరం॥
ఉమా సుత నమస్తుభ్యం గృహాణవరదో భవ॥
శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధివినాయకస్వామినే నమః ధూపమాఘ్రాపయామి.

**దీపమ్ :** (కర్పూర దీపాన్నిగాని, నేతి దీపాన్నిగాని కుడి చేతితో భగవంతునికి చూపాలి) స్వాజ్యంత్రివర్తి సంయుక్తం వహ్నినాద్యోతితం మయా। గృహాణ మంగళం దీపం ఈశపుత్ర నమోస్తుతే ॥ శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమః దీపం దర్శయామి॥

**నైవేద్యమ్ :** *(ముందుగా నేలపై పసుపునీళ్ల చల్లి, ముగ్గు వేసి దానిపై గణపతికి నివేదించాల్సిన అన్ని ఫలాలను, పిండి వంటలను పళ్లెంలో ఒకఆకువేసి ఆ ఆకులో పెట్టి ఉంచాలి.*
*వాటిపై ఈ క్రింది మంత్రంతో నీళ్ళు చల్లాలి)*
ఓమ్ భూర్భువస్సువః। ఓం తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి । ధియోయనః ప్రచోదయాత్॥
*(పుష్పంతో నీటిని పదార్థాల చుట్టూ తిప్పాలి)*
ఓమ్ సత్యంత్వర్తేన పరిషించామి॥
*(అని సూర్యోదయం తర్వాత చెప్పాలి)*
ఓమ్ ఋతంత్వా సత్యేన పరిషించామి॥
*(అని సూర్యాస్తమయం తరువాత చెప్పాలి.)*
సుగంధాన్ సుకృతాంశ్చైవ మోదకాన్ ఘృతపాచితాన్ నైవేద్యం గృహ్యతాం దేవచణముద్గైః ప్రకల్పితాన్ । భక్ష్యం భోజ్యం చ లేహ్యాంచ చోష్యం పానీయ మేవచ। ఇదం గృహాణ నైవేద్యం మయా దత్తం వినాయక॥ శ్రీ సిద్ధిబుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమః మహానైవేద్యం సమర్పయామి.
*(పుష్పంతో నీటిని రెండుసార్లు పళ్లెంలో విడిచిపెట్టాలి)*
ఓమ్ అమృతమస్తు! ఓమ్ అమృతోపస్తరణమసి॥
*(అయిదుసార్లు ఎడమ చేతితో కుడి మోచేయిని పట్టుకుని కుడిచేతితో గణపతివైపు నైవేద్యాన్ని చూపాలి)*
ఓమ్ ప్రాణాయస్వాహా। ఓమ్ అపానాయ స్వాహా। ఓమ్ వ్యానాయ స్వాహా। ఓమ్ ఉదానాయ స్వాహా ఓమ్ సమానాయ స్వాహా॥
*(సమర్పయామి అన్నప్పుడల్లా పుష్పంతో పళ్లెంలో నీళ్ళు వదలాలి)*
మధ్యే మధ్యే పానీయం సమర్పయామి । అమృతాపిధానమసి ఉత్తరోపశనం సమర్పయామి। హస్తౌ ప్రక్షాళయామి। పాదౌ ప్రక్షాళయామి। శుద్ధాచమనీయం సమర్పయామి ॥

**తాంబూలమ్ :** *(మూడు తమలపాకులు, వక్కలు, అక్షతలు, పుష్పం, ఫలం సుగంధ ద్రవ్యాలు, దక్షిణలతో తాంబూలాన్ని గణపతి వద్ద ఉంచాలి)* పూగీఫలసమాయుక్తం నాగవల్లీదళైర్యుతం। కర్పూర చూర్ణ సంయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతామ్॥ శ్రీ సిద్ధిబుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమః తాంబూలం సమర్పయామి॥ సదానంద విఘ్నేశ పుష్కలాని ధనాని చ। భూమ్యాం స్థితాని భగవాన్ స్వీకురుష్వ వినాయక॥ శ్రీ సిద్ధిబుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమః సువర్ణ పుష్పం సమర్పయామి ॥

**నీరాజనమ్ :** *(హారతి కర్పూరాన్ని వెలిగించి ఆ దీపాన్ని తిప్పుతూ గణపతికి చూపించాలి)* ఘృతవర్తిసహస్రైశ్చ కర్పూరశకలైస్తదా।
నీరాజనం మయాదత్తం గృహాణ వరదోభవ॥
సమ్రాజంచ విరాజంచ అభిశ్రీః యాచనోగృహే
లక్ష్మీరాష్ట్రస్యయాముఖే తయామా సగ్ం సృజామసి॥
సంతత శ్రీరస్తు। సమస్త సన్మంగళానిభవంతు।
నిత్య శ్రీరస్తు నిత్యమంగళాని భవంతు॥
శ్రీ సిద్ధిబుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమః నీరాజనం దర్శయామి ॥
నీరాజనానంతరం ఆచమనీయం సమర్పయామి॥
(అని పుష్పంతో పళ్ళెంతో పళ్ళెంలో నీటిని విడవాలి)

**మంత్రపుష్పమ్ :** *(ఇక్కడ మంత్రపుష్పాన్ని పెద్దదిగాని, చిన్నదిగాని చెప్పవలెను. రానివారు ఈ శ్లోకాలతో మంత్రపుష్పాన్ని సమర్పించాలి)*
గణాధిప నమస్తేస్తు ఉమా పుత్రా విఘ్ననాశన।
వినాయకేశతనయ సర్వసిద్ధి ప్రదాయక॥
ఏకదంతైక వదన తథా మూషికవాహన।
ఏకదంతైక వదన తథా మూషిక వాహన॥

కుమారగురవే తుభ్యమర్పయామి
సుమాంజలిమ్॥
తత్పురుషాయ విద్మహే
వక్రతుండాయ ధీమహి।
తన్నోదంతిః ప్రచోదయాత్॥
శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధి
వినాయక స్వామినే నమః
మంత్రపుష్పాంజలిం సమర్పయామి.

**ఆత్మప్రదక్షిణ నమస్కారమ్ :**

***(పువ్వులు, అక్షతలు తీసుకుని లేచి నిలబడి నమస్కారం చేయాలి. అంతేగాని తనచుట్టూ తాను తిరగకూడదు)***

ప్రదక్షిణం కరిష్యామి సతతం
మోదకప్రియ।

**నమస్తే విఘ్నరాజాయ। నమస్తే విఘ్ననాశన॥**

యానికానిచ పాపాని జన్మాంతర
కృతానిచ।
తాని తాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదేపదే।
పాపోహం పాపకర్మాణాం పాపాత్మా పాపసంభవః
త్రాహిమాం కృపయాదేవ శరణాగత వత్సల।
అన్యధా శరణం నాస్తి త్వమేవ శరణం మమ।
తస్మాత్కారుణ్యభావేన రక్షరక్ష గణాధిప॥
శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమః
ఆత్మప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి

**(మూడుసార్లు చుట్టూ తిరిగి స్వామికి సాష్టాంగ నమస్కారం చేయాలి)**

**ప్రార్థన** *(పుష్పాక్షతలతో ప్రార్థించి, తరువాత వాటిని గణపతి పాదాల వద్ద ఉంచాలి)*

నమస్తుభ్యం గణేశాయ నమస్తే విఘ్ననాశన। ఈప్సితంమేవరం దేహి పరత్ర చ పరాంగతిమ్॥ వినాయక నమస్తుభ్యం సతతం మోదకప్రియ। నిర్విఘ్నం కురుమేదేవ సర్వకార్యేషు సర్వదా॥
అపరాధ సహస్రాణి క్రియంతే అహర్నిశం మయా
పుత్రోయమితి మామత్వా క్షమస్వ గణనాయక॥
శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామినే నమః
ప్రార్థన నమస్కారాన్ సమర్పయామి ॥

## సాష్టాంగ నమస్కారమ్ :

*(భుజంమీది కండువాను నడుముకు చుట్టుకుని సాష్టాంగ నమస్కారం చేయాలి)*

ఉరసా శిరసా దృష్ట్వా మనసా వచసా తథా।
పాదాభ్యాం కరాభ్యాం కర్ణాభ్యాం ప్రణామోష్టాంగ ఉచ్యతే ॥



శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధి
వినాయక స్వామినే నమః
సాష్టాంగ నమస్కారాన్
సమర్పయామి॥

**పునః పూజా : (పుష్పాక్షతలను గణపతి పాదాలవద్ద ఉంచాలి)**

ఛత్రమాచ్ఛాదయామి। చామరేణ
వీచయామి।
నృత్యం దర్శయామి। గీతం
శ్రావయామి। ఆందోళికా
నారోహయామి।
గజానారోహయామి।
అశ్వానారోహయామి। సమస్త
రాజోపచార, భక్త్యోపచార,
శక్త్యోపచార పూజాన్
సమర్పయామి॥

***(స్వామిపై పుష్పాక్షతలు వేయాలి)***

**శ్లో॥ మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం గణాధిపతి యత్పూజితం యమాదేవ పరిపూర్ణంతదస్తుతే అనేన పూజావిధానేన శ్రీ మహాగణాధిపతి సుప్రీత స్సుప్రసన్నో వరదోభవతు.**

*(నేను చేసిన పూజలో మంత్రలోపము, క్రియాలోపము, భక్తిలోపము ఉన్నను అవన్నీ తొలగిపోవుగాక. గణపతి ఈ పూజతో సంతృప్తి పొందుగాక)*

## అపరాధ ప్రార్థన :

(రెండు చేతులు జోడించి గణపతికి నమస్కరించి, చెంపలు వేసుకోవాలి)


**అపరాధ సహస్రాణి క్రియంతేహం అహర్నిశా।
పుత్రోయమితి మామత్వా క్షమస్వ గణనాయక॥
అవాహనం నజానామి నజానామి విసర్జనం।
పూజాంచైన నజానామి క్షమ్యతాం గణనాయక॥
శ్రీ సిద్ధిబుద్ధిసమేత సిద్ధి వినాయక స్వామినే నమః
అపరాధ నమస్కారాన్ సమర్పయామి॥**



*(ఈ క్రింది మంత్రాలను చెబుతూ అక్షతలను నీటితో పళ్లెంలో విడిచిపెట్టాలి)*

అనేన మయాకృతేన కల్పోక్త ప్రకారేణ గకార గణపతి అష్టోత్తర శతనామ సహిత యావచ్ఛక్తి ధ్యానావాహనాది షోడశోపచార పూజానేన భగవాన్ సర్వాత్మకః శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయకస్వామిన్ సుప్రీతః సుప్రసన్నః వరదో భవతు.

ఓం గోవిందాయ నమః
ఓం విష్ణవే నమః
ఓం మధుసూదనాయ నమః
ఓం త్రివిక్రమాయ నమః
ఓం వామనాయ నమః
ఓం శ్రీధరాయ నమః
ఓం హృషీకేశాయ నమః
ఓం పద్మనాభాయ నమః
ఓం దామోదరాయ నమః
ఓం సంకర్షణాయ నమః
ఓం వాసుదేవాయ నమః
ఓం ప్రద్యుమ్నాయ నమః
ఓం అనిరుద్ధాయ నమః
ఓం పురుషోత్తమాయ నమః
ఓం అధోక్షజాయ నమః
ఓం నారసింహాయ నమః
ఓం అచ్యుతాయ నమః
ఓం జనార్దనాయ నమః
ఓం ఉపేంద్రాయ నమః
ఓం హరయే నమః
ఓం శ్రీకృష్ణాయ నమః



## శ్రీ గణేశ ప్రార్థన

తుండమునేకదంతమును తోరపు బొజ్జయు వామహస్తమున్
మెండుగ మ్రోయు గజ్జెలును మెల్లని చూపులు మందహాసమున్
కొండొక గుజ్జురూపమున కోరిన విద్యలకెల్ల నొజ్జయై యుండెడి
పార్వతీ తనయ ఓయి గణాధిప నీకు మ్రొక్కెదన్।

తొలుత నవిఘ్నమస్తనుచు ధూర్జటినందన నీకు మ్రొక్కెదన్
ఫలితము సేయుమయ్య నిను ప్రార్థన చేసెద నేకదంత
నా వలపటి చేతి గంటమున వాక్కున నెప్పుడు బాయకుండు
మీ తలపున నిన్ను వేడెద దైవగణాధిప! లోకనాయకా!
తలచితినే గణనాథుని తలచితినే విఘ్నపతిని
తలచిన పనిగా దలచితినే హేరంబుని
దలచితి నా విఘ్నములు దొలగుట కొఱకున్



అటుకులు కొబ్బరిపలుకులు చిటిబెల్లము
నానుబ్రాలు చెరకు రసంబున్
నిటలాక్షు నగ్రసుతునకు
పటుతరముగ విందుసేతు ప్రార్థింతు మదిన్


**ఉద్వాసనమ్ :**

*(ఈ క్రింది మంత్రంతో గణపతి ప్రతిమను ఈశాన్య దిశగా మూడు సార్లు కదపవలెను)*

యజ్ఞేన యజ్ఞమయజంత దేవాః।
తాని ధర్మాణి ప్రథమాన్యాసన్ ॥
తేహనాకం మహిమానస్య చంతే।
యత్రపూర్వే సాధ్యాస్సంతి దేవాః॥

శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామిన్
యథా స్థాన ముద్వాసయామి॥ పూజా విధానం సంపూర్ణమ్.






# వినాయకుని దండకము

శ్రీ పార్వతీ పుత్ర లోకత్రయీ స్తోత్ర, సత్పుణ్యచారిత్ర, భద్రేభవక్త్రా మహాకాయ, కాత్యాయనీనాథ సంజాతస్వామీ శివాసిద్ధి విఘ్నేశ, నీ పాద పద్మంబులన్, నీదు కంఠంబు నీ బొజ్జ నీ మోము నీ మౌళి బాలేందు ఖండంబు నీ నాల్గు హస్తంబులన్నీ కరాళంబు నీ పెద్ద వక్త్రంబు దంతంబు నీ పాద యుగ్మంబు లంబోదరంబున్ సదామూషికాశ్వంబు నీ మందహాసంబు నీ చిన్ని తొండంబు నీ గుజ్జు రూపంబు నీ శూర్పకర్ణంబు నీ నాగయజ్ఞోపవీతంబు నీ భవ్యరూపంబు దర్శించి హర్షించి సంప్రీతి మ్రొక్కంగ శ్రీ గంథమున్ గుంకుమం బక్షతలాజులున్ చంపకంబున్ తగన్ మల్లెల న్మొల్లలన్మంచి చేమంతులున్ తెల్లగన్నేరులన్ మంకెలన్ పొన్నలన్ పువ్వులు న్మంచి దుర్వంబులందెచ్చి శాస్త్రోక్తరీతిన్ సమర్పించి పూజించి సాష్టాంగంబు జేసి విఘ్నేశ్వరా నీకు టెంకాయలుం పొన్నంటిపండున్ మరిస్మంచివౌ ఇక్షుఖండంబులు, రేగుబండ్లప్పడాల్ వడల్ నేతిబూరెల్ మరీస్ గోధుమప్పంబులు న్వడల్ పున్గులున్ గారెలున్ చొక్కమౌ చల్మిడిన్ బెల్లమున్ తేనెయుం జున్ను బాలాజ్యమున్నానుబియ్యంబు చామ్రంబ బిల్వంబు మేల్ బంగరున్ బళ్లెమందుంచి నైవేద్యముంబంచనీ రానంబున్ నమస్కారముల్ జేసి విఘ్నేశ్వరా నిన్ను బూజింపకే యన్యదైవంబుల్ ప్రార్థనల్చేయుటల్ కాంచనం బొల్లకే యిన్ముదాగోరు చందంబుగారే మహాదేవ యో భక్తమందార యో సుందరాకార యోభాగ్య గంభీర యోదేవ చూడామణి లోక రక్షామణి బంధు చింతామణీ స్వామి నిన్నెంచ నేనెంత నీదాసదాసాది దాసుండ శ్రీ దొంత రాజన్వయుండ రామాభి ధానుండ నన్నిప్డు చేపట్టి సుశ్రేయునింజేసి శ్రీమంతుగనూచి హృత్పద్మ సింహాసనారూఢతన్నిల్పి కాపాడుటేకాదు నిన్గొల్చి ప్రార్థించు భక్తాళికిన్ కొంగు బంగారమై కంటికిన్ రెప్పవై బుద్ధియున్విద్యయున్నాడియున్ బుత్ర పౌత్రాభివృద్ధిన్ దగన్గల్గగా జేసి పోషించు మంటిన్ గృపన్ గావుమంటిన్ మహాత్మా!

**ఇవే వందనంబుల్ శ్రీ గణేశా నమస్తే నమస్తే నమః**



## వినాయకుడిని ఎందుకు నిమజ్జనం చేస్తారు?



దేశ వ్యాప్తంగా వినాయక చవితి ఉత్సవాలు ఎంతో ఘనంగా జరుగుతాయి. ముఖ్యంగా మహారాష్ట్ర, తెలుగు రాష్ట్రాల్లో గణేశ్ ఉత్సవాల్లో యువత, పిల్లల హడావుడి చెప్పనలవి కాదు. తొమ్మిది రోజులు జరిగే గణేశ్ నవరాత్రోత్సవాలు ఒక ఎత్తయితే నిమజ్జనోత్సవం మరో ఎత్తు. వినాయక ప్రతిమలను నిమజ్జనం చేయడం వెనుక అనేక కారణాలు చెప్తారు.

వినాయక చవితి వర్షాకాల ప్రారంభంలో వస్తుంది. వర్షాకాలం ప్రారంభానికి ముందే చెరువుల నుంచి మట్టి సేకరించి, ఆ మట్టితో విగ్రహాలు చేసి, వాటిని పూజించిన తరువాత మళ్లీ చెరువులలో, నదులలో ప్రవహించే నీటిలో నిమజ్జనం చేస్తారు.

**పౌరాణిక కథ:** విఘ్నేశ్వరుడి విగ్రహాలను నిమజ్జనం చేయడం వెనుక పౌరాణిక కారణాలు కూడా ఉన్నాయి. పురాణాల ప్రకారం వినాయకుడు కైలాసం నుండి భూలోకానికి వచ్చి పది రోజులు ఉండి, తిరిగి కైలాసానికి వెళ్లిపోతాడు.

భూలోకానికి వచ్చిన వినాయకుడు పది రోజుల పాటు కైలాసానికి దూరంగా ఉంటాడనీ, పది రోజులు ప్రతిరోజూ పూజలందుకుని, తిరిగి కైలాసానికి రమ్మని పార్వతీదేవి వినాయకుడిని భూలోకానికి పంపినట్లు పెద్దలు చెప్తుంటారు.

**చెరువుల్లో మట్టి తీయడం వల్ల..** చెరువులలో విగ్రహాల తయారీ కోసం మట్టిని తీయడం వల్ల చెరువుల్లో లోతు పెరుగుతుంది. ఆ తర్వాత ఆయుర్వేద గుణాలున్న పత్రితో సహా విగ్రహాలను నిమజ్జనం చేయడం వల్ల నీళ్లు సులభంగా పారే అవకాశం ఉంటుంది. అదే సమయంలో నీటిలో ఆయుర్వేద గుణాలు కలుస్తాయి.

**అనారోగ్యం దరి చేరకుండా..** ఇలాంటి నీటిని తాగడం వల్ల ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావని చాలా మంది నమ్మకం. ఎందుకంటే విగ్రహాలను తయారు చేసేందుకు ఉపయోగించిన మట్టి, పత్రి, గరిక మొదలైన ఇతర వస్తువుల వల్ల నీటిలో వుండే క్రిమికీటకాలన్నీ చనిపోతాయి. దీని వల్ల నీళ్లు శుభ్రపడతాయి.

# విఘ్నేశ్వరుని మంగళహారతులు

శ్రీ శంభుతనయునకు సిద్ధిగణనాథునకు వాసిగల దేవతా వంద్యునకును ఆ సరసవిద్యలకు ఆదిగురువైనట్టి భూసురోత్తమ లోకపూజ్యునకును జయ మంగళం నిత్య శుభమంగళం!

నేరేడు మారేడు నెలవంక మామిడి దూర్వారచెంగల్వ ఉత్తరేణు వేరువేరుగా దెచ్చి వేడ్కతో పూజింతు పర్వమున దేవ గణపతికి నెపుడు ॥జయ॥
సుచిరముగ భాద్రపద శుద్ధచవితి యందు పొసగ సజ్జనులచే పూజగొల్తు శశి చూడరాదన్న జేకొంటినొక వ్రతము పర్వమున దేవగణపతికి నిపుడు ॥జయ॥
పానకము వడపప్పు పనస మామిడి పండ్లు దానిమ్మ ఖర్జూర ద్రాక్షపండ్లు తేనెతోమాగిన తియ్యమామిడిపండ్లు మాకు బుద్ధినిచ్చు గణపతికినిపుడు ॥జయ॥

ఓ బొజ్జ గణపయ్య నీ బంటు నేనయ్య ఉండ్రాళ్ల మీదికి దండుపంపు కమ్మనీ నెయ్యియు కడుముద్దపప్పును బొజ్జనిండుగ దినుచును పొరలుచును ॥జయ॥
వెండి పళ్లెములోన వేవేల ముత్యాలు కొండలుగ నీలములు కలయబోసి మెండుగను హారములు మెడనిండ వేసికొని దండిగా నీకిత్తు ధవళారతి ॥జయ॥
పువ్వులను నినుగొల్తు పుష్పాల నినుగొల్తు గంథాల నినుగొల్తు కస్తూరినీ ఎప్పుడూ నినుగొల్తు ఏకచిత్తమ్మున పర్వమున దేవగణపతికి నిపుడు ॥జయ॥

ఏకదంతంబున ఎల్లగజవదనంబు బాగైన తొండంబు వలపు కడుపు జోకయిన మూషికము పరక నెక్కాడుచు భవ్యుడగు దేవ గణపతికి నిపుడు ॥జయ॥

మంగళము మంగళము మార్తాండ తేజునకు మంగళము సర్వజ్ఞ వందితునకు మంగళము ముల్లోక మహిత సంచారునకు మంగళము దేవ గణపతికి నిపుడు ॥జయ॥

సిద్ధి విఘ్నేశ్వర ప్రసిద్ధిగా పూజింతు ఒనరంగ నిరువది యొక్క పత్రి దానిమ్మ మరువమ్ము దర్భ విష్ణుక్రాంత యుమ్మెత్త దూర్వార యుత్తరేణి ॥జయ॥
కలువలు మారేడు గన్నేరు జిల్లేడు దేవకాంచన రేగు దేవదారు జాజి బలురక్కసి జమ్మి దాసనపువ్వు గరిక మాచిపత్రి మంచి మొలక ॥జయ॥
అగరు గంధాక్షతల దూప దీప నైవేద్య తాంబూల పుష్పోపహారములును భాద్రపద శుద్ధ చవితిని కుడుములు నానుబాలు ఉండ్రాళ్లు పప్పు ॥జయ॥
పాయసము జున్ను తేనెయు భక్తిమీర కోరి పూజింతు నిన్నెపుడు కోర్కెలలర ॥జయ॥
బంగారు చెంబుతో గంగోదకము దెచ్చి సంగతిగ శిశువునకు జలకమార్చి మల్లెపువ్వుల దెచ్చి మురహరిని పూజింతు రంగైన నా ప్రాణలింగమునకు ॥జయ॥
పట్టు చీరలు మంచి పాడిపంటలు గల్గి ఘనముగా కనకములు కరులు హరులు యిష్ట సంపదలిచ్చి యేలిన స్వామికి పట్టభద్రుని దేవగణపతికి నిపుడు ॥జయ॥
ముక్కంటి తనయుడని ముదముతో నేనును చక్కనైన వస్తుసమితి గూర్చి నిక్కముగ మనమును నీయందె నేనిల్పి ఎక్కుడగు పూజలాలింప జేతు ॥జయ॥
మల్లెలా మొల్లలా మంచి సంపెంగలా చల్లనైనా గంధసారములను ఉల్లమలరగ మంచి ఉత్తమపు పూజలు కొల్లలుగ నేజేతు కోరి విఘ్నేశ ॥జయ॥
దేవాదిదేవునకు దేవతారాధ్యునకు దేవేంద్రవంద్యునకు దేవునకును దేవతలు మిముగొల్చి తెలిసి పూజింతురు. భవ్యుడగు దేవగణపతికి నిపుడు ॥జయ॥
చెంగల్వ చేమంతి చెలరేగి గన్నేరు తామరలు తంగేడు తరచుగాను పుష్పజాతులు తెచ్చి పూజింతు నేనిపుడు బహుబుద్ధి గణపతికి బాగుగాను ॥జయ॥
మారేడు మామిడి మాదీఫలంబులు ఖర్జూర పనసలును కదళికములు నేరేడు నెంవంది టెంకాయ తేనెయు చాలగా నిచ్చెదరు చనువుతోడ ॥జయ॥

ఓ బొజ్జగణపతి ఓర్పుతో రక్షించి కాచి నన్నేలు మీ కరుణతోను మాపాల గలవని మహిమీద నెల్లపుడు కొనియాడుచుందును కోర్కెదీర జయమంగళం నిత్య శుభమంగళం।



# విఘ్నేశ్వరుని కథా ప్రారంభము

**(అక్షతలు చేతిలో ఉంచుకుని కథ వినాలి)**



**సూ**తమహాముని శౌనకాది మునులకు విఘ్నేశ్వరోత్పత్తియు, చంద్రదర్శన దోషకారణంబును, తన్నివారణమును చెప్పదొడంగెను.

పూర్వము గజరూపముగల రాక్షసేశ్వరుండు శివుని గురించి ఘోర తపంబొనర్చెను.

అతని తపమునకు మెచ్చి పరమేశ్వరుడు ప్రత్యక్షమై వరంబు కోరుకోమనెను.

అంత గజాసురుండు పరమేశ్వరుని స్తుతించి–

స్వామీ! నీ వెల్లప్పుడు నా యుదరమందు వసించి యుండుమని కోరెను. భక్త సులభుండగు నా పరమేశ్వరుడు అతని కోర్కె దీర్చి గజాసురుని యుదరమందు ప్రవేశించి సుఖంబున నుండెను.

కైలాసమున పార్వతీదేవి భర్తజాడ తెలియక పలు తెరంగుల నన్వేషించుచు కొంత కాలమునకు గజాసుర గర్భస్థుడగుట తెలిసికొని రప్పించుకొను మార్గముగానక పరితపించుచు విష్ణుమూర్తిని ప్రార్థించి తన పతి వృత్తాంతము తెలిపి,

“మహాత్మా! నీవు పూర్వము భస్మాసు రుని బారి నుండి నా పతిని రక్షించి నాకు యొసంగితివి. ఇప్పుడు కూడా నుపాయాంతరముచే నా పతిని రక్షింపుము” అని విలపింప,

శ్రీహరి యా పార్వతి నూరడించి పంపె.

అంత నా హరి బ్రహ్మాది దేవతలను పిలిపించి, గజా సుర సంహారమునకు గంగిరెద్దుమేళమే యుక్తమని నిశ్చ యించి, నందిని గంగిరెద్దుగా నలంకరించి, బ్రహ్మాది దేవత లందరిచేతను తలొక వాద్యమును ధరింపజేసి, తానును చిరుగంటలు, సన్నాయిలు దాల్చి గజాసు రపురంబు జొచ్చి జగన్మోహనంబుగా నాడించుచుండగా, గజాసురుండు విని, వారలను తన చెంతకు పిలిపించి తన భవనమందు నాడింప నియోగించెను.



బ్రహ్మాది దేవతలు వాద్య విశేషం బుల బోరు సలుప జగన్నాటక సూత్ర ధారియగు నా హరి చిత్ర విచిత్ర కరం బుగ గంగిరెద్దును ఆడించగా, గజాసు రుండు పరమానంద భరితుడై “మీకేమి కావలయునో కోరుడొసంగెద” ననిన, హరి వానిని సమీపించి, “ఇది శివుని వాహనమగు నంది” శివుని కనుగొనుటకై వచ్చె కావున శివునొసంగు” మనెను.

ఆ మాటలకు గజాసురుడు నివ్వెర పడి, అతనిని రాక్ష సాంతకుడగు శ్రీహరిగా నెరింగి, తనకు మరణమే నిశ్చయ మనుకొనుచు తన గర్భస్థుండగు పరమేశ్వ రుని “నా శిరసు త్రిలోక పూజ్యముగా జేసి, నా చర్మము నీవు ధరింపుమని” ప్రార్థించి విష్ణుమూర్తికి అంగీకారము తెలుప నాతడు నందిని ప్రేరేపించెను.

నందియు తన శృంగములచే గజాసురుని చీల్చి సంహరించెను.

అంత శివుడు గజాసుర గర్భము నుండి బహిర్గతుడై విష్ణుమూర్తిని స్తుతించెను.

అంతనా హరి “దుష్టాత్ములకిట్టి వరంబు లీయరాదు... ఇచ్చినచో పాము నకు పాలుపోసినట్లగు”నని ఉపదేశించి బ్రహ్మాది దేవతలను వీడ్కొ లిపి తాను వైకుంఠమున కేగెను. శివుడు నందినెక్కి కైలాసంబున కతివేగంబున జనియె.

# వినాయకోత్పత్తి



కైలాసంబున పార్వతీదేవి భర్త రాకను దేవాదుల వలన విని ముదమంది అభ్యంగన స్నానమాచరించుచు నలుగు బిండితో నొక బాలునిగ జేసి, ప్రాణం బొసగి, వాకిలి ద్వారమున కాపుగా ఉంచెను.

స్నానానంతరము పార్వతి సర్వాభరణముల నలంకరించుకొనుచు పతి రాక కోసం నిరీక్షించుచుండె.

అపుడు పరమేశ్వరుడు నంది నధిరోహించి వచ్చి లోపలికి పోబోవ వాకిలి ద్వారముననున్న బాలుడడ్డగించెను.

శివుడు కోపించి త్రిశూలముతో బాలుని కంఠంబు దునిమి లోనికేగెను. అంత పార్వతీదేవి భర్తను గాంచి, ఎదురేగి, అర్ఘ్య పాద్యాదులచే పూజించె. వారిరు వురును పరమానందమున ప్రియభాషణములు ముచ్చటించుచుండ ద్వారమందలి బాలుని ప్రసంగము వచ్చె.

అంత మహేశ్వరుండు తానొనరించిన పనికి చింతించి, తాను తెచ్చిన గజాసుర శిరంబును బాలుని కతికించి ప్రాణంబు నొసంగి "గజాననుడు"అని నామం బొసంగె. అతనిని పుత్ర ప్రేమంబున ఉమామహేశ్వరులు పెంచుకొనుచుండిరి. గజాననుడు తల్లిదండ్రులను పరమభక్తితో సేవించుచుండెను. అతడు సులభముగా ఎక్కి తిరుగుటకు అనింద్యుడను ఒక ఎలుక రాజును వాహనముగా జేసికొనెను.

కొంత కాలమునకు పార్వతీ పరమేశ్వరులకు కుమారస్వామి జనియించెను. అతడు మహాబలశాలి. అతని వాహన రాజము నెమలి. దేవతల సేనానాయకుడై ప్రఖ్యాతి గాంచి యుండెను.

# వల్లభ గణపతి

సాధారణంగా వినాయకుడు అనగానే శివపార్వతుల పుత్రుడు అనుకుంటాం. అది నిజమే. కానీ ఆయనకి ఎన్నో రూపాలు, వాటికి ఎన్నో తత్వాలు ఉన్నాయని చాలా తక్కువ మందికి తెలుసు. పురాణాల ప్రకారం గణపతి 32 రూపాలలో మనకి కనిపిస్తూ ఉంటారు. అవి: బాల గణపతి, తరుణ గణపతి, భక్తి గణపతి, వీర గణపతి, శక్తి గణపతి, ద్విజ గణపతి, సిద్ధి గణపతి, ఉచ్ఛిష్ట గణపతి, విఘ్న గణపతి, క్షిప్ర గణపతి, హేరంబ గణపతి, లక్ష్మీ గణపతి, మహా గణపతి, విజయ గణపతి, నృత్య గణపతి, ఊర్ధ్వ గణపతి, ఏకాక్షర గణపతి, వరద గణపతి, త్రైయాక్షర గణపతి, క్షిప్ర ప్రసాద గణపతి, హరిద్రా గణపతి, ఏకదంత గణపతి, సృష్టి గణపతి, ఉద్దాన గణపతి, ఋణవిమోచన గణపతి, దుండి గణపతి, ద్విముఖ గణపతి, త్రిముఖ గణపతి, సింహ గణపతి, యోగ గణపతి, దుర్గ గణపతి, సంకటహార గణపతి.

వినాయక చవితి సందర్భంగా మహా గణపతి గురించి తెలుసుకుందాం. ఈయననే వల్లభ గణపతి అని కూడా అంటారు.



### ఆవిర్భావం

భండాసుర సంహార సమయంలో లలితాదేవి మందహాసం నుండి ఉద్భవించాడు ఈ మహాగణపతి. ఈయన స్వరూపం అద్భుతం.

### స్వరూప వర్ణన

ఎర్రని వర్ణంలో వుంటారు. అచ్చం శివుని వలె మూడు కన్నులు గలవాడు. కిరీటం పైన నెలవంక ఉంటుంది. ఇతడు పది చేతులు కలిగి వుంటాడు. ప్రతి చేతిలోనూ వుండే ఆయుధం ఒక్కో దేవతకి సంకేతం. మొదటి వరుసలో వుండే కుడి చేతిలో చక్రం వుంటుంది. అది విష్ణు రూపం. ఎడమ చేతిలో తామరపువ్వు ఉంటుంది. ఇది లక్ష్మీదేవి సంకేతం. రెండవ వరుసలో కుడి చేతిలో వున్న త్రిశూలం శివ స్వరూపం. ఎడమ చేతిలో పాశం ఉంటుంది. అది పార్వతీదేవి. మూడవ వరుసలో కుడి చేతిలో వున్న చెరకు విల్లు మన్మథునికి; ఎడమ చేతిలో వున్న నీలోత్పలం(నల్ల కలువ) రతీదేవికి సంకేతం. నాలుగో వరుసలో కుడి చేతిలో వున్న గద వరాహ స్వామికి సంకేతం. ఎడమ చేతిలోని వరికంకులు భూదేవికి సంకేతం. చివరగా ఐదవ వరుసలో వుండే కుడి చేతిలో బీజాపురం(దానిమ్మ పండు), ఎడమ చేతితో దంతం పట్టుకొని ఉంటారు. ఇవి రెండు పుష్టిపతి(గణపతి)కి, పుష్టిదేవి(గణపతి శక్తి)కి సంకేతాలు. ఇక ఈయన అంకమందు వల్లభాదేవి(సిద్ధలక్ష్మి) కొలువై ఉంటారు.

### తత్వం

వల్లభ గణపతి గురించి ఒక్క ముక్కలో చెప్పాలంటే అంటే పది మంది దేవతా శక్తులు కలగలిసిన మూర్తి ఈ మహా గణపతి. ఈ స్వరూపం సర్వ విఘ్నాలనూ యిట్టే హరించే రూపం. ఎంతకీ, ఎవరికీ అంతుచిక్కని రహస్య రోగాలు, ఎవరి వల్ల కలుగుతున్నాయో తెలియని గుప్త ఆటంకాలు, ఈ వల్లభ గణపతిని పూజించడం ద్వారా దూరం చేసుకోవచ్చు.

**- ములుగు శివజ్యోతి**

# విఘ్నేశాధిపత్యము

ఒకనాడు దేవతలు, మునులు పరమేశ్వరుని సేవించుచు విఘ్నముల కొక్కని అధిపతిగా తమ కొసంగుమని కోరిరి.

గజాననుడు తాను జ్యేష్ఠుడు గనుక అయ్యాధిపత్యము తనకొసంగు మనియు,

"గజాననుడు మరుగుజ్జువాడు, అనర్హుడు, అసమర్థుడు గనుక అయ్యాధిపత్యము తన కొసంగు"మని కుమారస్వామియు తండ్రిని వేడుకొనిరి.

శివుండక్కుమారులను జూచి, "మీలో నెవ్వరు ముల్లోకములందలి పుణ్యనదులలో స్నానమాడి ముందుగా నా



యొద్దకు వచ్చెదరో, వారికే యాధిపత్యం బొసంగుదు" నని మహేశ్వరుండు పలుక,

వల్లెయని సమ్మతించి కుమార స్వామి నెమలి వాహనంబు నెక్కి వాయు వేగంబున నేగె.

అంత గజాననుడు ఖిన్నుడై, తండ్రిని సమీపించి ప్రణమిల్లి "అయ్యా! నా అసమర్థత తామెరింగియు నిట్లానతీయదగునే! నీ పాదసేవకుడను నాయందు కటాక్షముంచి తగు నుపాయంబుదెల్పి రక్షింపవే" యని ప్రార్థింప–

మహేశ్వరుడు దయాళుడై, కుమారా! ఒక్కసారి "నారాయణ మంత్రంబు పఠించు"మని నారాయణ మంత్రాన్ని ఉపదేశించె.

**"సకృత్ నారాయణేత్యుక్త్యాపుమాన్ కల్పశతత్రయం**
**గంగాది సర్వతీర్థేషు స్నాతో భవతి పుత్రక"**

అంత గజాననుడు సంతసించి, అత్యంత భక్తితో నమ్మంత్రంబు జపించుచు కైలాసంబున నుండె.


అమ్మంత్ర ప్రభావంబున అంతకు పూర్వము గంగా నదికి స్నానమాడ నేగిన కుమారస్వామికి గజాననుడు ఆ నదిలో స్నానమాడి తన కెదురుగా వచ్చుచున్నట్లు గాన్పింప, నతండును మూడు కోట్ల ఏబది లక్షల నదులలో కూడ అటులనే చూచి ఆశ్చర్యపడుచు, కైలాసంబునకేగి తండ్రి సమీపమందున్న గజాననుని గాంచి, సమస్కరించి, తన బలమును నిందించుకుని– "తండ్రీ! అన్నగారి మహిమ తెలియకట్లంటిని క్షమింపుము. ఈ ఆధిపత్యంబు అన్నగారికే యొసంగు"మని ప్రార్థించెను.

అంత పరమేశ్వరునిచే భాద్రపద శుద్ధ చతుర్థినాడు గజాననునికి విఘ్నాధిపత్యం బొసంగబడియె.

ఆనాడు అందరూ విఘ్నేశ్వరుని తమ విభవముల కొలది కుడుములు, అప్పములు మొదలైన పిండివంటలు, టెంకాయలు, పాలు, తేనె, అరటిపండ్లు, పానకము, వడపప్పు మొదలైనవి సమర్పించి పూజింప.. విఘ్నేశ్వరుండు సంతుష్టుడై కుడుములు మున్నగునవి భక్షించి, కొన్ని వాహనమున కొసంగియు, కొన్ని చేత ధరించియు మంద గమనంబున సూర్యాస్తమయం వేళకు కైలాసంబున కరిగి తల్లిదండ్రులకు ప్రణామంబు సేయబోవ ఉదరము భూమి కానిన చేతులు భూమి కందవయ్యే, బలవంతంబుగ చేతులానిన చరణంబులా కాశంబు జూచె. ఇట్లు దండ ప్రణామంబుసేయ గడు శ్రమనొందుచుండ, శివుని శిరంబున వెలయు చంద్రుడు జూచి వికటంబుగ నవ్వె.

అంత రాజ దృష్టి సోకి నరాలు కూడ నుగ్గగునను సామెత నిజమగునట్లు విఘ్నదేవుని గర్భంబు పగిలి అందున్న కుడుములు తత్ప్రదేశంబెల్లెడల దొర్లెను. అతండును మృత్యుండయ్యె.

పార్వతి శోకించుచు చంద్రుని జూచి, 'పాపాత్ముడా! నీ దృష్టి తగిలి నా కుమారుడు మరణించెను గాన,



నిన్ను చూచినవారు పాపాత్ములై నీలాపనిందలు నొందుదురుగాక' అని శపించెను.



## ఋషిపత్నులకు నీలాపనిందలు

ఆ సమయంబున సప్తమహర్షులు యజ్ఞంబు చేయుచు తమ భార్యలతో ప్రదక్షిణము చేయుచుండిరి. అగ్నిదేవుడు ఋషి పత్నులను చూచి మోహించి శాప భయంబున అశక్తుడై క్షీణించు చుండగా, నయ్యది అగ్ని భార్యయగు స్వాహాదేవి గ్రహించి, అరుంధతీ రూపము దక్క తక్కిన ఋషిపత్నుల రూపంబు తానే దాల్చి పతికి ప్రియంబు చేసె, ఋషులద్దానింగనుగొని అగ్నిదేవునితో నున్నవారు తమ భార్యలేయని శంకించి తమ భార్యలను విడనాడిరి.

పార్వతీ శాపానంతరము ఋషిపత్నులు చంద్రుని చూచుటచే వారికట్టి నీలాపనింద కలిగినది.

ఋషిపత్నుల యాపద పరమేష్ఠికి దెల్ప నాతండ సర్వజ్ఞుండగుటచే అగ్నిహోత్రునిభార్యయే ఋషిపత్నుల రూపంబు దాల్చి వచ్చుటం దెల్పి సప్త ఋషులను సమాధానపరచె. వారితో కూడా బ్రహ్మ కైలాసంబున కేతెంచి, ఉమామహేశ్వరుల సేవించి మృతుడై పడియున్న విఘ్నేశ్వరుని బ్రతికించి ముదంబుగూర్చె.

అంత దేవాదులు, "ఓ పార్వతీ దేవీ! నీ శాపంబున లోకంబు లకెల్ల కీడు వాటిల్లుచున్నది. దాని నుపసంహరింపు" మని ప్రార్థింప, పార్వతి సంతసించి, "ఏ దినంబున విఘ్నేశ్వరుని చూచి చంద్రుడు నవ్వెనో నా దినంబున చంద్రుని జూడరాద"ని శాపోపశమనంబు నొసంగె.

అంత బ్రహ్మాదులు సంతసించి తమ గృహంబులకేగి, భాద్రపద శుద్ధ చతుర్థియందు చంద్రుని జూడక జాగరూకులై సుఖంబుగ నుండిరి.

## శ్యమంతకోపాఖ్యానము

ద్వాపర యుగంబున ద్వారకా వాసియగు శ్రీకృష్ణుని నారదుడు దర్శించి, స్తుతించి ప్రియ సంభాషణములు జరుపుచు, "స్వామీ! సాయం సమయమయ్యె నేడు వినాయక చతుర్థి పార్వతీదేవి శాపంబుచే చంద్రుని జూడరాదు గాన నిజ గృహం బున కేగెద శెలవిందు!" అని పూర్వ వృత్తాంతమంతయు శ్రీకృష్ణునికి తెల్పి, నారదుడు స్వర్గలోకమున కేగెను.

అంత శ్రీకృష్ణుడు ఆనాటి రాత్రి చంద్రుని నెవ్వరూ చూడరాదని పురంబున చాటించెను.

నాటి రాత్రి శ్రీకృష్ణుడు క్షీర ప్రియుండుగాన, తాను మింటి వంక చూడక గోష్టమునకు బోయి పాలు పితుకుచు, పాలలో చంద్రుని ప్రతిబింబమును జూచి,"ఆహా! ఇక నాకెట్టి యపనింద రానున్నదో" యని సంశయమున నుండెను.

కొన్నాళ్లకు సత్రాజిత్తు అను రాజు సూర్యవరముచే శమంతక మణిని సంపాదించి, ద్వారకా పట్టణమునకు శ్రీకృష్ణ దర్శనార్థమై వచ్చెను. శ్రీకృష్ణుడాతనిని మర్యాదచేసి "ఆ మణిని తనకొసంగు మనెను" అతడది ఎనిమిది బారువుల బంగారము దినంబున కొసగునట్టిది, ఇట్టి మణిని ఏ మందమతియైన నివ్వడనిన, పోనిమ్మని శ్రీకృష్ణుడూరకొనెను. అంత నొకనాడు సత్రాజిత్తు తమ్ముడు ప్రసేనుడు ఆ మణిని కంఠమున ధరించి వేటాడ నడవికి వెళ్ళగా ఒక సింహం అతని మెడలోని మణిని మాంసఖండమని భ్రమించి, అతణ్ణి చంపి ఆ మణిని తీసుకుపోవ దారిలో నొక భల్లూకం ఆ సింగమును దునిమి యా మణిని గొని తమ కుమార్తెకు ఆటవస్తువుగా ఒసంగెను.

మరునాడు సత్రాజిత్తు తమ్ముని మృతినాలించి, "కృష్ణుడు మణి ఇవ్వలేదని నా సోదరుని జంపి, రత్నమపహరించె"నని నగరమున చాటెను.

కృష్ణుడది విని నాడు క్షీరమున చంద్రబింబమును జూచిన దోష ఫలంబని ఎంచి దాని బాపుకొన బంధుసమేతుండై యరణ్యమునకు బోయి వెదకగా నొకచోట ప్రసేన కళేబరంబును, సింగపు కాలిజాడలను, భల్లూక చరణ విన్యాసంబులు గాన్పించెను.

ఆ దారిపట్టి బోవుచుండ నొక పర్వత గుహాద్వారంబుజూచి, పరివారమును విడిచి కృష్ణుండు లోపలికేగి అచట బాలిక ఉయ్యాలపై కట్టబడియున్న మణిని జూచి అచ్చటికి బోయి, ఆ మణిని చేతపుచ్చుకుని వచ్చుచున్నంత ఉయ్యాలలోని బాలిక యేడ్వదొడంగెను.

అంత దాదియును వింత మానిసి వచ్చెననుచు కేకలు వేసెను.





అంతట జాంబవంతుడు రోషావేశుండై చనుదెంచి శ్రీకృష్ణుని పైబడి అరచుచు, నఖంబుల గ్రుచ్చుచు, కోరల గొఱకుచు, ఘోరముగా యుద్ధము చేయ, కృష్ణుడు వానింబడద్రోసి, వృక్షముల చేతను, రాళ్ల చేతను, తుదకు ముష్టిఘాతముల చేతను రాత్రింబవళ్ళు ఎడతెగక ఇరువదెనిమిది దినంబుల యుద్ధ మొనర్ప జాంబవంతుడు క్షీణబలుండై దేహం బెల్ల భీతి జెందుచు తన బలంబును హరింపజేసిన పురుషుండు రావణ సంహారియగు శ్రీరామచంద్రునిగా తలంచి, అంజలి ఘటించి–

"దేవాది దేవా! ఆర్తజనపోషా! భక్తజనరక్షా! నిన్ను శ్రీరామచంద్రునిగా నెఱిం గితి, ఆ కాలంబున నాయందలి వాత్సల్యముచే నన్ను వరంబు కోరుమని ఆజ్ఞ యొసంగ నా బుద్ధి మాంద్యంబున మీతో ద్వంద్వ యుద్ధంబు చేయవలెనని కోరుకొంటిని. కాలాంతరమున నది జరుగగలదని సెలవిచ్చితిరి. ఇప్పుడు నా కోరిక నెరవేర్చితిరి. నా శరీర మంతయు శిథిలమయ్యెను. ప్రాణములు కడబట్టె, జీవితేచ్ఛ నశించె, నా అపరాధములు క్షమించి కాపాడుమని ప్రార్థింప–

శ్రీకృష్ణుడు దయాళుడై జాంబవంతుని శరీరమంతయు తన హస్తంబున నిమిరి భయంబు బాపి, "భల్లూకేశ్వరా! శమంతకమణి నపహరించినట్లు నాపై ఆరోపించిన అపనింద బాపుగొన నిటు వచ్చితిని. గాన మణి నొసంగుము నేనేగెద" ననిన–

జాంబవంతుడు శ్రీకృష్ణునికి మణిసహితముగా తమ కుమార్తె యగు జాంబవతిని కానుకగా నొసంగెను.

అంత తన ఆలస్యమునకు పరితపించు బంధుమిత్ర సైన్యముల కానందంబు కలిగించె, కన్యారత్నముతోను, మణితోను శ్రీకృష్ణుడు పురంబుచేరి సత్రాజిత్తును రావించి, పిన్న పెద్దలను జేర్చి యావద్ వృత్తాంతమును చెప్పి శమంతకమణి నొసంగిన నా సత్రాజిత్తు "అయ్యో! లేనిపోని నిందమోపి దోషంబునకు పాల్పడితి"నని విచారించి మణిసహితముగా తన కూతురు సత్యభామను శ్రీకృష్ణునికి భార్యగా సమర్పించి, తప్పు క్షమింపుమని వేడుకొనెను.



శ్రీకృష్ణుడు సత్యభామను గైకొని మణి వలదని మరల నొసంగెను.

శ్రీకృష్ణుడు శుభ ముహూర్తమున జాంబవతీ, సత్యభామలను పరిణయంబాడ నచ్చటికి వచ్చిన దేవాదులు, మునులు స్తుతించి, మీరు సమర్థులు గనుక నీలాపనింద బాపుకొంటిరి. మాకేమి గతి యని' ప్రార్థింప, శ్రీకృష్ణుడు దయాళుడై భాద్రపద శుద్ధ చతుర్థిని ప్రమాదంబు చంద్ర దర్శనమయ్యేనేని ఆనాడు గణపతిని యథావిధిగా పూజించి ఈ శమంతకమణి కథను విని అక్షతలు శిరంబున దాల్చువారు నీలాప నింద నొందకుండెదరు గాక! అని ఆనతీయ దేవాదులు సంతసించి తమ నివాసంబుల కరిగిరి.

ఇట్లు సూత మునీంద్రుడు గణాధిపతి శాపమోక్ష వృత్తాంతంబు శౌనకాది మునులకు వినిపించి వారిని తోడ్కొని నిజాశ్రమంబున కరిగెను.

**చంద్ర దర్శన దోషశాంతి శ్లోకం**

వినాయక చతుర్థినాడు చంద్రుని చూడకూడదు. పొరపాటున చూస్తే విష్ణుపురాణములోని ఈ కింది శ్లోకమును చదివితే ఆ దోషం తొలగిపోతుందని నిర్ణయ సింధువులో చెప్పబడినది.

శ్లో॥ సింహః ప్రసేన మవధీత్ సింహోజాంబవతా హతః ।
సుకుమారక మారోదీః తవ హ్యేషస్స్య మంతకః ॥

శ్లో॥ గణేశః ప్రతిగృహ్ణాతు గణేశో వైదదాతి చ
గణేశః తారకోభాభ్యాం గణేశాయ నమో నమః

*(ఈ శ్లోకము వాయనమిచ్చువారు చెప్పవలెను)*

# వాయన దానము

మంత్రము - దేవస్యత్వాసవితుః ప్రసవేశ్వినోర్బాహుభ్యాం పూష్ణోహస్తాభ్యామా దదా !

**(ఈ మంత్రము వాయనం పుచ్చుకొనువారు చెప్పవలెను)**

**(పూజ చేసినవారు ఈ కింది శ్లోకములను చెప్తూ ఆత్మప్రదక్షిణ నమస్కారము చేయవలెను)**

శ్లో॥ యానికానిచ పాపాని జన్మాంతర కృతాని చ
తానితాని ప్రణశ్యన్తి ప్రదక్షిణ పదే పదే
పాపోహం పాప కర్మాణాం పాపాత్మా పాప సంభవః
త్రాహిమాం కృపయా దేవ శరణాగత వత్సల
అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ
తస్మాత్కారుణ్య భావేన రక్షరక్ష వినాయక ॥

*॥ సర్వేజనాస్సుఖినో భవంతు ॥*

*వినాయకుని వ్రతకల్పం సమాప్తం*

వినాయకుని వివాహం గురించి పౌరాణిక గాథ...

ప్రళయవేళ శ్రీ మహావిష్ణువు నాభి నుంచి వచ్చిన తామరపువ్వుపై బ్రహ్మ అవతరించాడు. ప్రళయానంతరం విష్ణువు మేల్కొని జీవసృష్టి కార్యకలాపాన్ని



ప్రత్యక్షమయ్యాయి. బ్రహ్మ కోరిక మేరకు వారిద్దరు ఆయన కుమార్తెలుగా జన్మించారు. ఆ తరువాత బ్రహ్మ చేసిన సృష్టి సక్రమముగా కొనసాగింది. సిద్ధిబుద్ధులు యౌవనవతుల య్యారు. వారి వివాహం చేయాలని బ్రహ్మ సంకల్పించాడు.

# విఘ్నేశ్వరుని కల్యాణం

ప్రారంభించమని తన కొడుకైన బ్రహ్మను ఆదేశించాడు.

బ్రహ్మ సృష్టి ఆరంభించాడు. కానీ అంతా వక్రంగా వుంది. అప్పటికి ఎన్నో కల్పాలలో సృష్టి చేస్తూ వస్తున్న బ్రహ్మకు ఈ పరిణామం ఆశ్చర్యం కలిగించింది. ఆలోచనలో పడ్డాడు.

అప్పుడు నారదుడు కార్యారంభానికి ముందు వినాయక పూజ చేయనందువల్లే ఈ వైకల్పికం వచ్చిందని గణేశార్చన చేయమని బ్రహ్మకు బోధించాడు.

బ్రహ్మ వినాయకుని కోసం కఠోర తపస్సు చేశాడు. వినాయకుడు ప్రత్యక్షమై బ్రహ్మ ఆంతర్యాన్ని గ్రహించి జ్ఞానం, క్రియలనే శక్తులను ఉపాసించమని బోధించాడు. బ్రహ్మ ఆ ఉపాసన చేశాడు. అప్పుడు ఆ రెండు శక్తులు సిద్ధి, బుద్ధి అనే రూపాలతో



ఈలోగా నారదుడు కథ నడిపి సిద్ధిబుద్ధులు గణేశుని కోరుతున్నారని ఆయనకు చెప్పాడు. అందుకు వినాయకుడు అంగీకరించాడు. తరువాత గణేశుడు మిమ్మల్ని కోరుతున్నాడని వాళ్లిద్దరికీ చెప్పాడు. బ్రహ్మ సమక్షంలో వినాయకుడికి పెళ్ళి జరిగింది. నూతన వధూవరులను ఆశీర్వదించి నారదుడు వినాయకుని వైపు ఆశ్చర్యంగా చూశాడు.

అతని ఆంతర్యాన్ని గ్రహించిన వినాయకుడు నారదా! మా మధ్య కలహం వస్తుందని నీవు భావించావు. ఈ సిద్ధి బుద్ధి ఎవరో కాదు, నా ఆంతరంగిక శక్తులైన జ్ఞానం, క్రియ. అందుకే మేం మళ్ళీ ఒకటయ్యాం. నీ కలహ చింతన లోకానికి ఉపకారమైంది.

భవిష్యత్‌లో మానవుడు సిద్ధి బుద్ధి సమేతుడనైన నన్ను ఆరాధిస్తే వారికి విఘ్నాలన్నీ తొలగి సుఖశాంతులు పొందుతారని చెప్పాడు. ఇదీ వినాయకుడి పెళ్ళి కథ ఆంతర్యం.

# శ్రీ ఋణమోచన మహాగణపతి స్తోత్రం

స్మరామి దేవ దేవేశం
వక్రతుండం
మహాబలం
షడక్షరం
కృపాసింధుం నమామి
ఋణముక్తయే 1

ఏకాక్షరం హ్యేకదంతమేకం బ్రహ్మ సనాతనం
ఏకమేవాద్వితీయం చ నమామి ఋణముక్తయే 2

మహాగణపతిం దేవం మహాసత్వం మహాబలం
మహావిఘ్నహరం శంభోః నమామి ఋణముక్తయే 3

కృష్ణాంబరం కృష్ణవర్ణం కృష్ణగంధానులేపనం
కృష్ణసర్పోపవీతం చ నమామి ఋణముక్తయే 4

రక్తాంబరం రక్తవర్ణం రక్తగంధానులేపనం
రక్తపుష్పప్రియం దేవం నమామి ఋణముక్తయే 5

పీతాంబరం
పీతవర్ణం
పీతగంధానులేపనం
పీతపుష్పప్రియం దేవం
నమామి ఋణముక్తయే 6

ధూమ్రాంబరం ధూమ్రవర్ణం ధూమ్రగంధా నులేపనం
హోమ ధూమప్రియం దేవం నమామి ఋణముక్తయే 7

ఫాలనేత్రం ఫాలచంద్రం పాశాంకుశధరం విభుం
చామరాలంకృతం దేవం నమామి
ఋణముక్తయే 8

ఇదం త్వృణహరం స్తోత్రం సంధ్యాయాం యః పఠేన్నరః
షణ్మాసాభ్యంతరేణైవ ఋణముక్తో భవిష్యతి 9

**ఇతి శ్రీ ఋణమోచన మహాగతిపతి స్తోత్రం సంపూర్ణం**

# సంకట నాశన (సంకటహర) గణేశ స్తోత్రమ్

**నారద ఉవాచ**

ప్రణమ్య శిరసాదేవం గౌరీపుత్రం వినాయకమ్।
భక్తావాసం స్మరే న్నిత్య మాయుః కామార్థ సిద్ధయే ॥ 1

ప్రథమం వక్రతుండం చ ఏకదంతం ద్వితీయకమ్ ।
తృతీయం కృష్ణపింగాక్షం గణవక్త్రం చతుర్థకమ్ ॥ 2

లంబోదరం పంచమం చ షష్ఠం వికటమేవ చ ।
సప్తమం విఘ్నరాజం చ ధూమ్రవర్ణం తథాష్టమమ్ । 3

నవమం ఫాలచంద్రం చ దశమం తు వినాయకమ్ ।
ఏకాదశం గణపతిం ద్వాదశం తు గజాననమ్ ॥ 4

ద్వాద శైతాని నామాని త్రిసంధ్యం యః పఠేన్నరః ।





న చ విఘ్నభయం తస్య సర్వసిద్ధికరం ప్రభో ॥ 5
విద్యార్థీ లభతే విద్యాం ధనార్థి లభతే ధనమ్ ।

పుత్రార్థీ లభతే పుత్రా న్మోక్షార్థి లభతే గతిమ్ ॥ 6
జపే ద్గణపతి స్తోత్రం షడ్భిర్మాసైః ఫలం లభేత్ ।

సంవత్స రేణ సిద్ధిం చ లభతే నాత్ర సంశయః ॥ 7

అష్టభ్యో బ్రాహ్మణేభ్యశ్చ లిఖిత్వా యః సమర్పయేత్ ।
తస్య విద్యా భవే త్సర్వా గణేశస్య ప్రసాదతః ॥ 8

సర్వవిఘ్నైకహరణం
సర్వకామఫలప్రదమ్ ।
తతస్తస్మై సర్వనామ్నాం
సహస్రమిద మబ్రవీత్ ॥

సర్వ విఘ్నాలను తొలగించి ఇష్టకామనలు తీర్చే ఆదిదేవుడికిదే నా నమస్సుమాంజలులు.

మన సంప్రదాయంలో ఏ పని తలపెట్టినా ముందుగా శ్రీ విఘ్నేశ్వరుని తలచి, సక్రమంగా కొలిచి ఆ పనిని ప్రారంభిస్తాం. మనం జరుపుకునే పండుగలలో వినాయక చవితి అత్యంత ప్రధానమైనది. భాద్రపద మాస శుద్ధ చవితినాడు విఘ్నేశ్వర జననం జరిగింది. వేదకాలం నుండి 'గణాధిపత్యం' వినాయకునికి ఇవ్వబడినట్లు పురాణాల ద్వారా మనకు



రహస్యంగా దానిని మనకు తెలియకుండా పెద్ద మొత్తంలో జ్ఞానాన్ని ఉదరంలో ఇముడ్చుకున్నాడని మన ఋషులు మనకు సూచించారు.

అంతేకాదు, గణేశ విద్య ప్రాచీన బ్రహ్మ విద్య. ప్రతి సంవత్సరంలోను బ్రహ్మచారులకు బ్రహ్మవిద్యను ప్రారంభింపచేసే పవిత్రమే దినమే భాద్రపద చతుర్థి. ఆ మరునాడే తూర్పున సప్తఋషులు ఉదయిస్తారు. ఈ సప్తఋషుల కిరణాలు సాధకులపైన ప్రసరించే దినమే బ్రహ్మవిద్యకు అనువైన 'ఋషిపంచమి'. అందువల్ల గణపతి బ్రహ్మవిద్యాప్రదుడైనాడు.

# గౌరీపుత్రం ప్రణవ స్వరూపం నమామి

తెలుస్తోంది. త్రేతాయుగంలో శ్రీరాముడు, ద్వాపర యుగంలో శ్రీకృష్ణుడు కూడా శ్రీ వినాయకుని కొలిచినట్లు మనకు తెలుస్తోంది.

గణానాం త్వా గణపతిగం హవా మహే
కవిం కవీనా ముపమశ్రవస్తమం
జ్యేష్టరాజం బ్రహ్మణాం బ్రహ్మణస్పత
ఆనశృణ్వన్నూతిభిస్సీద సాధనమ్

ఈ మంత్రంలో గణపతిని 'జ్యేష్టరాజః' అని స్తుతించటం జరిగింది. "ప్రథమంగా పూజలందుకుంటున్నవాడు" అని అర్థం. గణములకు అధిపతి 'గణపతి'. గణములనగా దేవతా గణములని అర్థం. సృష్టి అంతా కలసి మొత్తం 33 కోట్ల దేవతాగణములచే నిర్వహింపబడుతూ వారి పాలనలో ఈ జగత్తు నడుస్తున్నదని వేదములు తెలియజేస్తున్నాయి. ఒక్కొక్క దేవతా గణమునకు ఒక్కొక్క సంఖ్య వుంది. అవి ఏమిటంటే– రుద్రగణములు 11, గురు ఆదిత్యులు 12, వసువులు 8, అశ్వినులు 2. మొత్తంగా 33 దేవతా గణములు. ఈ అన్ని గణములకు అధిపతి, ప్రథముడు ఏకైక దేవుడు శ్రీ గణపతి.

గణేశుడు ఓంకార స్వరూపుడని వేదం చెబుతున్నది. సంస్కృతంలో "ఓం" అనే అక్షరం రాసి పరిశీలిస్తే ఈ స్వరూపంలో కుడివైపు వంకరగా తిరిగివున్న ఒంపు ఆకారం 'వక్రతుండం'. చంద్రరూపమే అర్ధానుస్వారము "అర్థేదులసితం" అని గణపతి అధర్వశీర్షం తెలియచేస్తోంది. దానిపైన వున్న చుక్కయే ఫాలనేత్రం. లంబోదరం అంటే పెద్ద పొట్ట. సంస్కృతంలో రాసిన ఈ ఓంకారం అర్థం 3 అంకెవలె పెద్ద పొట్ట వుండటం కూడా చూడవచ్చు.

ఈ విధంగా ఏర్పడిన ప్రణవం ఆకారమే గణపతి స్వరూపం. కాబట్టి ప్రణవ స్వరూపుడు అని, ఎంతో

మంత్రశాస్త్రంలో గణేశుని అనేక మూర్తులుగా వర్ణించారు. వ్యాసమహర్షి విరచిత అష్టాదశ పురాణాలలో అర్థంకాని నిగూఢమైన అనేక రహస్యాలున్నాయి. ఆ రహస్యాలను వివరించటానికి 18 ఉప పురాణాలను కూడా వ్యాసుడు రచించాడు. ఈ ఉప పురాణాలలో 'గణేశ పురాణం' ముఖ్యమైనది.

గణపతి విష్ణుస్వరూపుడని, పర్వత గుహలలో బదరీనారాయణమనే ప్రాంతంలో తపస్సు చేసి పరబ్రహ్మ సాక్షాత్కారం పొంది దాని ద్వారా దివ్యదృష్టికి గోచరించిన జగత్సృష్టి మొదలుగా ప్రళయం వరకు గల అనేక దేవ



రహస్యాలను దర్శించినట్లు మహాభారం ఆదిపర్వంలో తెలియచేసారు.

మంత్ర శాస్త్రంలో గణపతులు 32 రకాలుగా చెప్పబడ్డాయి. అందులో ముఖ్యమైనవి బ్రహ్మ గణపతి, శక్తి గణపతి, హేరంభ గణపతి, నృత్య గణపతి, సంకష్ట గణపతి, అమృతసిద్ధి గణపతి, వర గణపతి, ఉచ్ఛిష్ట గణపతి మొదలైనవి. అనేక రూపాలలో అనేక బీజాక్షరాల సమ్మేళనం లో అనేక మూలమంత్రాలలో వర్ణింపబడిన గణపతి మంత్రం ఈ 32 గణపతుల పైన ఆధారపడి ఉన్నది.

మంత్ర మహాదధిలోను, ఇతర వాస్తు గ్రంథములలోను ఈ గణపతులకు ధ్యాన రూపములు, మూలమంత్రాలు కూడా చెప్పబడి వున్నాయి. ఇవి చాలా చోట్ల శిల్పాలుగా చెక్కబడి వుండటాన్ని కూడా మనం చూడవచ్చు. అందులో ఎక్కువగా మనకు దర్శనమిచ్చేది "వల్లభ గణపతి". ఈ రూపంలో గణపతి ఎడమ తొడపై వల్లభాదేవి (వల్లభ అంటే ప్రియమైన అని అర్థం). గణేశుని ప్రియ సతి కూర్చుని ఆమె కుడి చేయి గణేశుని భుజంపై వేసినట్లూ, ఎడమచేత కలువపూవు ధరించినట్లూ, గణేశుని చేతిలో అంకుశం, బీజాపూరం, పాశం, ఏకదంతం, పద్మం ధరించినట్లు వర్ణింపబడింది. దీనినే లక్ష్మీగణపతి అనుకుని పొరబడి లక్ష్మీగణపతి మంత్రంతో ఆరాధిస్తున్నారు. ఇది గమనించవలసిన విషయం.

గణపతికి గరిక పూజ విశేష ఫలితాలన్నిస్తుంది. గణేశ చతుర్థినాడు మాత్రమే తులసితో పూజించవచ్చు. మిగిలిన రోజులలో తులసిపూజ నిషిద్ధం. ఆయనకు ఉండ్రాళ్లు, కొబ్బరి, చెరకు మొదలైన నివేదనలు తృప్తినిస్తాయి.

ముఖ్యమైన విషయం ఏమిటంటే ఏ రూపంలో ఆరాధించినా మూలమూర్తి ఒక్కరే కనుక భక్తిశ్రద్ధలతో, త్రికరణశుద్ధిగా కొలచినవారి కొంగు బంగారమై కోరికలు తీర్చి, ఇహపర సుఖాలు గణపతి ప్రసాదిస్తాడనటంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. సమస్యలతో బాధపడుతున్నవారు, జీవితంతో చైతన్యం కోల్పోయినవారు నమ్మకంతో అధర్వశీర్షం 41 రోజులు శ్రద్ధగా పారాయణం చేసినట్లయితే ఆనంద తీరాలకు చేరుకుంటారు. ఇది అనుభవయోగ్యమైనది. ఈ పర్వదినాన మనందరం శ్రీ గణేశుని భక్తిశ్రద్ధలంతో కొలచి సర్వ సంకటములను దూరం చేసుకుని ఆనందంగా గడుపుదాం.

ఓం శ్రీ వినాయక నమామి

**- డా॥ దేవులపల్లి పద్మజ**

# గణేశ పూజలో గరిక ప్రాముఖ్యత

**పుష్పజాతులు** దెచ్చి పూజింప లేకున్న గరిక పూజను మెచ్చు ఘనుడె వండు? అని కంచర్ల సూర్యనారాయణ కవి గణపతిని గురించి ప్రస్తావించారు.

వినాయక చవితికి విఘ్నేశ్వరుణ్ణి అర్చించే 21 రకాల పత్రిలో గరికకు ఉత్తమ స్థానం ఉంది. గరికను దూర్వాయుగ్మం అని కూడా పిలుస్తారు. 21 రకాల పత్రి, తరువాత పరిమళభరిత పుష్పాలతో గణపతిని పూజించినా దూర్వాయుగ్మ పూజ తప్పనిసరి. రెండు గరిక పోచలను దేవునికి సమర్పించినా గణేశుడు ప్రీతికరంగా స్వీకరించి అందరికీ శుభాలను కలుగజేస్తాడు. దర్భలు దొరకని పరిస్థితుల్లో ప్రత్యామ్నాయంగా గరికను ఉపయోగిస్తారు.



గణేశుడు భక్తసులభుడు. ఆయనను ప్రసన్నం చేసుకునేందుకు బంగారు పుష్పాలు అవసరం లేదు. ఆ మాటకు వస్తే అసలు పుష్పాలు లేకున్నా పరవాలేదు. భక్తితో గరికను సమర్పిస్తే చాలు.. మన మనసులోని కోరికలను నెరవేరుస్తాడు. భక్తసులభుడైన గణపతి పూజకి మూర్తి లేకున్నా పసుపుముద్దతో గణేశుణ్ణి చేసి ఆరాధించినా వరాలను ఇచ్చే అభయప్రదాత వినాయకుడు.

## గరికకు ఎందుకు ప్రాధాన్యం

పూర్వం అనలాసురుడనే రాక్షసుడు తన రాక్షస ప్రవృత్తితో అందరినీ హింసించ సాగాడు. అతడు అగ్నిస్వరూపుడు. తన కంటికి ఎదురుగా వచ్చిన దేనినైనా బూడిద చేయగల సమర్థుడు. అనలాసురుని బారి నుండి తప్పించుకునేందుకు మార్గాలన్నీ మూసుకుపోగా, దేవేంద్రుడు వినాయకుని శరణు కోరాడు.

తన తండ్రి పరమేశ్వరుడు గరళాన్ని మింగినట్లుగానే వినాయకుడు అనలాసురుణ్ణి మింగేసాడు.

అగ్నితత్వంగల అనలాసురుని మింగడం వల్ల వినాయకుని ఉదరంలో తాపం కలిగింది. ఎన్ని ఔషధాలు వాడినా తాపం తగ్గలేదు. చివరకు పరమేశ్వరుని సలహా మేరకు 21 గరికలను ఆయన శరీరం మీద కప్పడంతో ఆ తాపం తగ్గిందని ఒక కథ ప్రాచుర్యంలో ఉంది. అందువల్ల గణేశుని పూజలో ఉపయోగించే పత్రిలో గరికకు అంత ప్రాధాన్యం.

తమిళనాడులో వాడవాడలో కనిపించే గణేశుని ఆలయాల్లో స్వామికి గరికను ప్రతిరోజూ సమర్పిస్తారు. గరిక త్రిదోషాలను హరిస్తుంది. దూర్వాసూక్తంలో తెలిపిన విధంగా

**"సహస్ర పరమాదేవి శతమూలా**

**శతాంకురా సర్వగుం హరతుమే పాపం**

**దుర్వా దుస్వప్న నాశిని"**

శతమూలా శతాంకురా.. నేల మీద గరిక పాకి వేర్లు కిందకి దిగుతాయి. పైకి ఎత్తితే ప్రతి కణుపుకు వేర్లు కనిపిస్తాయి. ఇలా నేలబారుగా పాకిన గరిక ఎంతో శ్రేష్ఠమైంది. దీనితో గణపతిని పూజిస్తే వినాయకుడు వంశాభివృద్ధిని కలిగిస్తాడు.

తీవ్రమైన పీడకలల పరిహారానికై స్నానం చేసి గరికను ముట్టుకుంటే చాలు.. ఆ పీడ హరించిపోతుందని పెద్దల ఉవాచ.

# 21 రకాల పత్రాలు-ఔషధ గుణాలు

విఘ్నాలను తొలగించేవాడు వినాయకుడు. వినాయక చవితిరోజున వినాయకునికి 'ఏక వింశతి పత్ర(21 ఆకుల) పూజ చాలా విశిష్టమైంది.

**1) బిల్వ పత్రం:** దీనిని మారేడు అని కూడా పిలుస్తారు. గణేశునికి అత్యంత ప్రీతికరం. బిల్వ వృక్షం లక్ష్మీ స్వరూపం. ఇది మధుమేహానికి దివ్య ఔషధం. మారేడు వేర్లతో చేసిన కషాయం టైఫాయిడ్ జ్వరానికి విరుగుడు పని చేస్తుంది.

**2) దూర్వాయుగ్మం(గరిక):** గణపతికి ఇష్టమైన పత్రం గరిక. తులసి తరువాత అంత పవిత్రమైంది గరిక.

**3) బృహతీ పత్రం:** దీనిని వాకుడాకు, నేల మునగాకు అని కూడా పిలుస్తారు. గొంతు సమస్యలు, శారీరక నొప్పులు, కఫం, వాత దోషాలు తగ్గిస్తుంది.



**4) మాచీ పత్రం**
ఇది ఆయుర్వేద మూలిక. నేత్ర సంబంధ వ్యాధులను తగ్గిస్తుంది.

**5) ఉత్తరేణి**
దీని పుల్లలు యజ్ఞాలు, హోమాల్లో విరివిగా ఉపయోగిస్తారు. ఆ పొగను పీల్చడం వల్ల శ్వాస సంబంధ వ్యాధులు తగ్గిపోతాయి.

**6) చూత పత్రం:** చూత పత్రం అంటే మామిడాకు. చిగుళ్ల వాపు సమస్యలను నివారిస్తుంది. మామిడి తోరణం లేకుండా ఏ శుభ కార్యం ప్రారంభం కాదు.

**7) ఉమ్మెత్త:** దీనిని దత్తూర పత్రం అని పిలుస్తారు. కఫ, వాత దోషాలను తగ్గిస్తుంది.

**8) బదరీ పత్రం:** బదరీ పత్రం అంటే రేగు. బదరీ వృక్షం సాక్షాత్తు శ్రీమన్నారాయణుని స్వరూపం. అన్నం అరుగుదలకు, గాయాలకు రేగు ఆకులు మంచి ఔషధంలా పని చేస్తాయి.

**9) తులసి:** తులసి పరమ పవిత్రమైంది. విష్ణుమూర్తికి ఎంతో ప్రీతికరం. వాతావరణ కాలుష్యాన్ని తగ్గిస్తుంది. తులసి ఆకులు, వేర్లు, కొమ్మల్లో అనేక ఔషధ గుణాలున్నాయి. వినాయక చవితి రోజున మాత్రమే గణేశుని పూజలో తులసిదళాలను వినియోగించాలి.

**10) గన్నేరు:** గన్నేరును కరవీర పత్రం అని పిలుస్తారు. గన్నేరు చెట్ల నుంచి వచ్చే గాలి పీలిస్తే వివిధ రకాల రోగాలు నయమవుతాయి.

**11) అర్జున పత్రం:** దీనిని మద్ది అని కూడా పిలుస్తారు. ఇది తెలుపు, ఎరుపు రంగుల్లో లభిస్తుంది. కఫ, వాత, పైత్య దోషాలను తగ్గిస్తుంది.

**12) మరువం:** దీనిని చిన్న చిన్న కుండీల్లో సైతం పెంచవచ్చు. మంచి సువాసన గల పత్రం ఇది.

**13) శమీ పత్రం:** దీనిని జమ్మి అంటారు. జమ్మిచెట్టు బెరడు దగ్గు, ఆస్తమాకు ఔషధంలా పని చేస్తుంది.

**14) విష్ణుక్రాంత పత్రం:** విష్ణుక్రాంత పత్రం మేధస్సును పెంచుతుంది. తామర వ్యాధిని సైతం తగ్గిస్తుంది.

**15) వావిలాకు:** వావిలాకులు వేసి మరిగించిన నీటితో బాలింతలకు స్నానం చేయిస్తే బాలింత వాతరోగం, ఒంటినొప్పులు తగ్గుతాయి.

**16) జాజి పత్రం:** దీనికి కూడా అనేక ఔషధ గుణాలు ఉన్నాయి. చర్మరోగాలు, కామెర్లు, కండ్ల కలక, కడుపులో నులిపురుగులను తగ్గించడంలో జాజి ఆకులను ఉపయోగిస్తారు.

**17) రావి ఆకులు:** రావి వృక్షాన్ని అశ్వత్థ వృక్షం అని పిలుస్తారు. రావి సాక్షాత్ శ్రీ మహావిష్ణు స్వరూపం. రావి భస్మాన్ని తేనెతో కలిసి తీసుకుంటే శ్వాసకోశ వ్యాధులు తగ్గుతాయి. రావి కొమ్మలను హోమాల్లో ఎక్కువగా వాడతారు. చర్మ, ఉదర సంబంధమైన వ్యాధులను నివారిస్తుంది.

**18) దేవదారు పత్రం:** వనాల్లో పెరిగే వృక్షం ఇది. పార్వతీదేవికి ఎంతో ప్రీతికరం. హిమాలయ పర్వత ప్రాంతాల్లోనే పెరుగుతుంది. దేవదారు నూనె మెదడు, కంటి సంబంధ సమస్యలను తగ్గిస్తుంది. దేవదారు నూనె వేడినీళ్లలో వేసి స్నానం చేస్తే శ్వాసకోశ సమస్యలు నయం అవుతాయి.

**19) దానిమ్మ:** దానిమ్మ అంటే దాడిమీ పత్రం. దానిమ్మ రసాన్ని శరీరం మీద రాస్తే అలర్జీలు, కీటకాలు కుట్టడం వల్ల వచ్చే పొక్కులు, గాయాలు మానుతాయి. వాపు తగ్గిస్తుంది. అజీర్తి సమస్యలను సైతం తగ్గిస్తుంది.

**20) అర్క పత్రం:** అర్క పత్రం అంటే జిల్లేడు ఆకు. జిల్లేడు చెట్టు గణపతి స్వరూపం. జిల్లేడు ఆకులు, పూలు, వేర్లు, కొమ్మలు, పాలు మొదలైనవి ఔషధ గుణాలు కలిగి వున్నాయి. కానీ జిల్లేడు పాలు కళ్లల్లో పడితే కంటికి హాని కలుగుతుంది. జిల్లేడు రక్తశుద్ధిని కలిగిస్తుంది.

**21) గండకీ పత్రం:** దీనిని దేవ కాంచనం అని పిలుస్తారు. థైరాయిడ్ సమస్యకు ఔషధంలా పని చేస్తుంది గండకీ పత్రం. దగ్గు, జలుబులను నివారిస్తుంది.

# గణపతి మెచ్చే ఉండ్రాళ్లు

## తీపి ఉండ్రాళ్లు

**కావలసిన పదార్థాలు**

| | |
|---|---|
| బియ్యప్పిండి | : 1 కప్పు |
| నెయ్యి | : కొద్దిగా |
| ఉప్పు | : చిటికెడు |
| నీళ్లు | : 1 కప్పు |

**ఉండ్రాళ్లలో నింపడానికి..**

| | |
|---|---|
| పచ్చికొబ్బరి కోరు | : 1 కప్పు |
| కొబ్బరి పొడి | : 1/2 కప్పు |
| వేయించిన గసాలు | : 1 కొద్దిగా |
| యాలకుడి పొడి | : 1/2 స్పూను |

**తయారు చేసే విధానం**

కొబ్బరి, బెల్లం, యాలకుల పొడి, గసాలు కలిపి ఒక పాన్‌లో వేడి చెయ్యాలి. ఈ మిశ్రమం కాస్త ఉండకట్టే మాదిరి అయ్యేవరకు ఉంచి దించాలి.




ఒక గిన్నెల్లో నీళ్ల తీసుకుని వేడి చెయ్యాలి. ఉప్పు, నెయ్యి వేసి మరిగిన తరువాత బియ్యప్పిండి కొద్దికొద్దిగా వేస్తూ ఉండలు కట్టకుండా కలుపుతుండాలి. తక్కువ మంట పైన పిండిని ఉడికించి గట్టిపడిన తరువాత దీన్ని ఒక వెడల్పాటి పళ్లెంలోకి తీసుకుని చల్లార్చాలి. పిండిని నెయ్యి రాసుకున్న చేత్తో కలిపి చిన్న ఉండను తీసుకుని బౌల్‌లాగా తయారు చేసి అందులో కొబ్బరి పాకాన్ని కొద్దిగా ఉంచి మూసి వేసి గుండ్రంగా ఉండ్రాళ్లలా చుట్టాలి.

వీటిని వేడిగా/చల్లారాక నేతితో కలిపి తింటే ఎంతో రుచిగా ఉంటాయి.

## కుడుములు

**కావలసిన పదార్థాలు**

| | |
|---|---|
| నానబెట్టిన మినప్పప్పు | : 1 కప్పు |
| ఇడ్లీరవ్వ | : 2 కప్పులు |
| ఉప్పు | : తగినంత |
| పనస ఆకులు | : కొన్ని |



**తయారు చేసే విధానం**

మినప్పప్పును ఇడ్లీ పిండిలా తయారు చేసుకోవాలి. పనస ఆకులను చీపురు పుల్లలతో దొన్నెల్లా చేసి, వీటిలో ఇడ్లీ పిండిని కొద్ది వేసి దొన్నెలతో సహా ఆవిరి మీద ఉడికించాలి. ఈ కుడుములను కొబ్బరిచట్నీ లేదా నువ్వుల చట్నీతో తినవచ్చు. పనస దొన్నెలతో ఉడికించిన ఈ కుడుములు ఆరోగ్యానికి చాలా మంచిది.

## తాలికల పాయసం

**కావలసిన పదార్థాలు**

| | |
|---|---|
| గోధుమ పిండి | : 1/4 కప్పు |
| నీళ్లు | : సరిపడినన్ని |
| యాలకుల పొడి | : చిటికెడు |
| బియ్యప్పిండి | : ఒక కప్పు |

**తయారు చేసే విధానం**



గోధుమ పిండిని చపాతీ పిండిలా కలుపుకుని సేమియాలా సన్నగా పాలికలు తయారు చేసుకొని వెడల్పాటి పళ్లెంలో వేసుకొని ఆరనివ్వాలి.

ఒక గిన్నెలో రెండు కప్పుల నీళ్ల పోసి తాలికలు ఉడికించాలి.



తరువాత పొడిగా చేసిన బెల్లం వేసి మరికొంతసేపు ఉడికించి, తర్వాత బియ్యప్పిండి నీళ్లల్లో కలిపి మరిగే నీళ్లల్లో ఉండలు కట్టకుండా వేసుకోవాలి. కొద్దిగా ఉడికిన తరువాత యాలకుల పొడి వేయాలి. ఇష్టమైనవారు ఇందులో పాలు కూడా పోసుకోవచ్చు.

## మోదకం

గణేశుడికి అత్యంత ఇష్టమైన తీపి పదార్థాల్లో మోదక్ ఒకటి. ఎక్కువ తీపి ఇష్టపడనివాళ్లు కొబ్బరి, బెల్లం వాడకాన్ని నివారించవచ్చు. దానికి బదులుగా బీట్‌రూట్, నట్స్, ముక్కలు పండ్లు లేదా ఓట్స్‌తో మోదక్ లోపల పెట్టటానికి తయారు చేయవచ్చు. ఈ పదార్థాలు శరీరానికి అవసరమైన పోషకాలను అంది స్తాయి. అలాగే మొక్కజొన్న పిండి లేదా బియ్యం పిండికి బదులుగా డీహైడ్రేషన్ కోసం పండ్లు, పండ్ల గుజ్జును బయటి కవర్‌గా ఎంచుకోవచ్చు.



# సత్య ప్రమాణాల స్వామి కాణిపాకం వినాయకుడు

దేశంలోని అన్ని వినాయక క్షేత్రాల్లో ప్రత్యేకమైంది కాణిపాక వరసిద్ధి వినాయక ఆలయం. సత్య ప్రమాణాల స్వామిగా ఇక్కడి గణనాథుడు పూజలందుకుంటున్నాడు. రోజు రోజుకూ పరిమాణంలో పెరుగుతూ భక్తుల కోరికలు తీర్చే స్వామిగా పేరు గాంచాడు. చిత్తూరు జిల్లా ఐరాల మండలంలోని కాణిపాకం గ్రామంలో స్వయంభూగా వెలిసాడు.

**చరిత్ర**

ఆలయ చరిత్ర గురించి ఎన్నో దశాబ్దాలుగా ఓ కథ ప్రచారంలో ఉంది. పూర్వ విహారపురి అనే గ్రామంలో ధర్మాచరణ పరాయణులైన ముగ్గురు వికలాంగ అన్నదమ్ములు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించేవారు. పూర్వ కర్మ ఫలంగా వారు గుడ్డి, మూగ, చెవిటివారిగా జన్మించారు. ఇలా ఉండగా సంవత్సరం ఆ గ్రామం కరవుకాటకాలతో అల్లాడిపోయింది. తాగడానికి నీళ్లు కూడా దొరకని దుర్భర స్థితి ఏర్పడింది. కరవును జయించడానికి ఈ ముగ్గురు అన్నదమ్ములు తమ పొలంలో వున్న ఏత బావిని లోతు చేయడానికి పూనుకున్నారు.



బావిని తవ్వుతుంటే ఓ పెద్ద బండరాయి అడ్డుపడింది. దాన్ని పలుగు, పారల సహాయంతో తొలగిస్తుండగా చేతిలో వున్న పార రాయికి తగిలి రక్తం చిమ్మి ఆ ముగ్గురి పైన పడింది. దాంతో వారి వైకల్యం పోయి మామూలు మనుషులయ్యారు. వాళ్లు వెంటనే ఆ గ్రామాన్ని పాలిస్తున్న రాజుకు, గ్రామస్థులకు జరిగిన విషయం వివరించారు. అక్కడికి చేరుకున్న గ్రామస్థులు బావిని పూర్తిగా తవ్వగా 'గణనాథుని' రూపం కనిపించింది. గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో స్వామిని పూజించి, కొబ్బరికాయలు సమర్పించారు. అలా సమర్పించిన కొబ్బరికాల నుంచి వచ్చిన తీర్థం 'కాణి' స్థలంలో (కాణి అంటే ఎకరం పొలం) పారింది. అప్పటినుంచి విహారపురి కాస్త 'కాణిపాకరమ్'గా మారింది. కాలక్రమంలో 'కాణిపాకం'గా స్థిరపడింది.



ఈ క్షేత్రం శివ, వైష్ణవ ఆలయాలకు నిలయం. ఆలయ ప్రాంగణంలో వరసిద్ధి వినాయక స్వామి ఆలయంతో పాటు మణికంఠేశ్వర స్వామి, వరదరాజ స్వామి, వీరాంజనేయ స్వామి ఆలయాలున్నాయి. బావిలో ఉద్భవించిన వినాయకుడు క్రమంగా పరిమాణంలో పెరుగుతుండటం విశేషం.

సుమారు డెబ్బై సంవత్సరాల క్రితం ఓ భక్తురాలు స్వామివారికి బహూకరించిన కవచాలు, 2000వ సంవత్సరంలో మరో భక్తుడు ఇచ్చిన వెండి చాలు ప్రస్తుతం స్వామివారికి సరిపోవడం లేదు. ఒకప్పుడు ఇవి స్వామి అలంకరణలో వుండేవి. భక్తులు వీటిని చూసేందుకు వీలుగా ఆలయంలో ప్రదర్శనగా వుంచారు. ఇక్కడి స్వామివారి ఎదుట తప్పుడు ప్రమాణాలు చేస్తే శిక్ష అనుభవిస్తారని ప్రతీతి.

స్వామివారి పక్కనే వున్న బాహుదా నదిని భక్తులు ఎంతో పవిత్రంగా భావిస్తారు. ఆ నది వైశిష్ట్యానికి సంబంధించిన ఓ కథ ప్రచారంలో ఉంది.

శంఖుడు, లిఖితుడు అనే సోదరులు స్వామివారిని దర్శించుకునేందుకు తమ గ్రామం నుంచి బయలుదేరారు. దారి మధ్యలో తినడానికి తెచ్చుకున్న ఆహార పదార్థాలు అయిపోయాయి. అప్పటికి వాళ్లు కాణిపాకానికి చాలా దూరంలో ఉన్నారు. లిఖితుడు ఆకలికి తట్టుకోలేక "పక్కనే వున్న మామిడితోటలో ఓ పండు కోసుకుని తింటానని" అన్న శంఖుడిని అడిగాడు.

"దొంగతనం చేయడం తప్పని" శంఖుడు వారించాడు. అయినా లిఖితుడు అన్న చెప్పిన మాటలు పెడచెవిన పెట్టి తోటలోని మామిడిపండు కోసుకుని తిన్నాడు.

తమ్ముడు చేసిన దొంగతనం గురించి అన్న రాజుకు వివరించి, అతని రెండు చేతులు నరికివేయించాడు. కానీ తరువాత తమ్ముడి వైకల్యాన్ని చూసి శంఖుడు చాలా బాధపడ్డాడు.

ఇద్దరూ తిరిగి కాణిపాకం చేరుకుని, వినాయకుణ్ణి దర్శించుకునే ముందు పక్కనే వున్న నదిలో మునగగా లిఖితుడికి పోయిన చేతులు తిరిగి వచ్చాయి. అప్పటి నుంచి ఆ నదికి బాహుదా (బాహువులు ఇచ్చింది కనుక) అని పేరు వచ్చింది.

## 21 రోజులు ఉత్సవాలు

వరసిద్ధుని ఆలయంలో వినాయక చవితి మొదలు 21 రోజుల పాటు స్వామివారికి బ్రహ్మోత్సవాలు, ప్రత్యేక ఉత్సవాలు నిర్వహిస్తారు.

మొదటి తొమ్మిది రోజులు బ్రహ్మోత్సవాలు, తరువాత 12 రోజులు ప్రత్యేక ఉత్సవాలు జరుగుతాయి. కాణిపాకం తిరుపతికి ఎనభై కిలోమీటర్లు, జిల్లా కేంద్రం నుంచి పన్నెండు కిలోమీటర్ల దూరంలో ఉంది.



## వారఫలం

శ్రీమతి ములుగు శివజ్యోతి, ప్రముఖ జ్యోతిష్కురాలు
నారాయణ నాయక్ కాంప్లెక్స్, 2వ అంతస్తు,
గాంధీ జ్ఞానమందిర్ వెనుక, కోఠి, హైదరాబాద్-1
ఫోన్: 9849453449, 9440927795

### మేషం



జీవిత భాగస్వామికి విలువైన వస్తువులు, ఆభరణాలు బహుమతిగా ఇవ్వాలని అనుకుంటారు. సాంకేతిక విద్య పట్ల ఆకర్షితులవుతారు. కొన్ని కోర్సులు నేర్చుకోవాలని చేసే ప్రయత్నాలు అనుకూలిస్తాయి. సుమంగళి పసుపుతో గౌరీదేవి అమ్మవారి అష్టోత్తరం చదువుతూ అర్చన చేయండి. కుటుంబంలో ఏర్పడుతున్న కలహాలకు పెద్దల సమక్షంలో పరిష్కారం లభిస్తుంది.

### వృషభం



దూర ప్రాంత ప్రయాణాలు కలిసి వస్తాయి. భూ సంబంధిత లావాదేవీలు బాగుంటాయి. రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్నవారికి అనుకూల సమయం. ఇతర వ్యాపారులకు లాభాలు అందుకుంటారు. సంఘసేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటారు. మీ ఇష్టదేవుళ్లకు మహాతీర్థం పాడితో అభిషేకం చేయండి. పెద్దల పేరు మీద దానధర్మ కార్యక్రమాలు నిర్వహిస్తారు.

### మిథునం



ప్రజల ఆదరణ కోసం మీరు చేసే నూతన పథకాలు సఫలీకృతం అవుతాయి. ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా ద్వారా చేసే ప్రచారాలు, ప్రకటనలు మంచి ఫలితాలనిస్తాయి. పూజలలో ఆరావళి కుంకుమ ఉపయోగించండి. వ్యాపారంలో కొన్ని కొత్త మార్పులు తీసుకురావాలన్న మీ ప్రతిపాదనలు భాగస్వాములకు నచ్చకపోవచ్చు.

### కర్కాటకం



ఇతరుల పట్ల మీకున్న ప్రేమానురాగాలను కొంతమంది ఉపయోగించుకొని కొన్ని చెడు కార్యక్రమాలు చేస్తున్నట్లు అనిపించి వాటిని ఆపే ప్రయత్నం చేస్తారు. తమ తమ స్వలాభాల కోసం మీ ప్రేమను ఉపయోగించుకునే వారికి గట్టి గుణపాఠం చెబుతారు. కళా, సాహిత్య రంగాల్లో వున్నవారికి నూతన అవకాశాలు, విదేశాల్లోనూ పని చేసే అవకాశాలు లభిస్తాయి.

### సింహం



వృత్తి పట్ల అంకిత భావం కలిగి వుంటారు. అభివృద్ధి దిశగా కొన్ని ముందడుగులు వేస్తారు. వివాదాలకు దూరంగా ఉండండి. సాధ్యమైనంతవరకు ఏ సమస్య అయినా కాలానికే వదిలేస్తే మీ మీద నిందలు పడకుండా ఉంటాయి. భూమి కొనుగోలు, అమ్మకాలు వ్యవహారాల్లో లాభాలు అందుకుంటారు. సంఘసేవా కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటారు.

### కన్య



కొన్ని సందర్భాలలో జరుగుతున్న అన్యాయాన్ని తీవ్రంగా ఖండిస్తారు. మీకు రావాల్సిన ప్రయోజనాలను దక్కించుకునే ప్రయత్నాలు చేస్తారు. సహోదర సహోదరీలతో ఘర్షణ పడే విధంగా పరిస్థితులు ఉంటాయి. ఆరోగ్య విషయంలో ముందస్తు జాగ్రత్తలు పాటించడం అత్యవసరం. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటారు.

### తుల



ద్వితీయ వివాహానికి సంబంధించిన విషయాలు సానుకూలపడతాయి. ఏదో ఒక మాధ్యమం ద్వారా సంబంధాలు వెతుకుదామని ఆలోచిస్తారు. విదేశాల్లో చదువుకోవడానికి చేసే ప్రయత్నాలు సానుకూలంగా ఉంటాయి. పోటీ పరీక్షల్లో పాల్గొంటారు. మెడలో శ్రీ మేధా దక్షిణామూర్తి డాలరు ధరించండి. గవర్నమెంట్ ఉద్యోగం కోసం రాసే పరీక్షల్లో స్వల్ప మార్పులు ఏర్పడతాయి. మీరు ఆశించిన మార్పులు రాకపోవచ్చు.

### వృశ్చికం



బ్యాంకు ఉద్యోగస్తులకు కాలం అనుకూలంగా ఉంటుంది. ఒత్తిడి వున్నప్పటికీ టార్గెట్లను పూర్తి చేస్తారు. ప్రమోషన్ కోసం చేసే ప్రయత్నాలు కొంతమంది అధికారుల చేతుల్లో ఆగిపోయే సూచనలున్నాయి. గో సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. ప్రేమ వివాహం చేసుకోవాలని ఆలోచిస్తారు. అరటినార వత్తులు, అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి. వ్యాపారులకు ఆశించిన లాభాలుంటాయి.

### ధనుస్సు



దూర ప్రాంతాల్లో వున్న మీ వాళ్ల శుభ సమాచారం తెలియజేస్తారు. ఆహ్వాన పత్రికలు అందుకుంటారు. నూతన గృహం కోసం చేసే ప్రయత్నాలు కలిసి వస్తాయి. పూజలలో ఆరావళి కుంకుమను ఉపయోగించండి. మధ్యవర్తులకు ఎక్కువ పర్సంటేజీలు ఇచ్చుకోవాల్సి వస్తుంది. ఎంతో కొంత ఇచ్చి బయట పడటం మంచిది. దీర్ఘకాలిక సమస్యల నుండి బయట పడడానికి చేసే ప్రయత్నాలు అంతంత మాత్రంగా ఉంటాయి.

### మకరం



భాగస్వామ్య వ్యాపారాలలో స్వల్ప మార్పులు సంతరించుకుంటాయి. కొన్ని నిర్ణయాలను అమలు పరచడానికి వీలు లేకుండా అవతలవాళ్లు వేస్తున్న అడ్డుపుల్లలు మీ వ్యక్తిగత ఎదుగుదల, వ్యాపారాభివృద్ధికి ఆటంకాలుగా మారతాయి. ఇంట్లో కొన్ని కఠినమైన నిర్ణయాలను వెంటనే అమలుపరచాలన్న ఆలోచనలు చేస్తారు. జీవిత భాగస్వామి సలహాలు, సూచనలు మేరకు కొన్ని మంచి నిర్ణయాలు తీసుకుంటారు.

### కుంభం



కుటుంబంలో కలహాలు ఏర్పడే అవకాశం ఉంది. మీ హాలు, సూచనలు వినకుండా ఎవరికి నచ్చింది వాళ్ల చేసుకోవడం మీకు ఏమాత్రం నచ్చదు. ఇలాంటి పరిస్థితుల్లో కలిసి ఉండేకన్నా విడిగా ఉండటమే మేలని భావిస్తారు. నూతన కార్యక్రమాలు ప్రారంభిస్తారు. స్నేహితుల ద్వారా రుణాలను తీసు కుంటారు. ఇంట్లో సాంబ్రాణి, దైవికం పొడితో ధూపం వేయండి.

### మీనం



వ్యవసాయదారులకు అంతంత మాత్రపు ఫలితాలు ఉంటాయి. చేతికి వస్తుందనుకున్నది రాకపోవడంతో దిక్కు తోచని పరిస్థితులు ఏర్పడతాయి. గత్యంతరం లేక రుణాలు చేయాల్సి వస్తుంది. సౌర కంకణం ధరించడం మంచిది. ఆరోగ్యం మెరుగు పడుతుంది. కీలక సందర్భాలలో మీకు అండగా నిలబడాల్సిన వ్యక్తులు కనుచూపు మేరలో కనిపించకపోవడం ఎన్నో రకాల భావోద్వేగాలకు కారణం అవుతుంది.



# స్వయంభూ 'శ్వేతార్క గణపతి'

దేవాలయాల్లో ఉండే దేవతా విగ్రహాలు శిల్పులు చెక్కినవి కాగా అరుదుగా కొన్ని స్వయంభూగా వెలసినవి ఉంటాయి. అలాంటి స్వయంభూ దేవాలయాల్లో తెలంగాణ గణపతిగా ప్రసిద్ధి గాంచిన వరంగల్ జిల్లాలోని కాజీపేటలో వివిధ దేవతా మూర్తులతో, నవగ్రహ క్షేత్ర నిలయంగా భాసిల్లుతోన్న స్వయంభూ శ్రీ శ్వేతార్క గణపతి క్షేత్రం ఒకటి.

స్వయంభూగా వెలసి భక్తుల కోర్కెలను నెరవేరుస్తూ భక్తుల ఇలవేల్పుగా ప్రసిద్ధి పొందుతున్న దేవాలయం శ్రీ శ్వేతార్క మూల గణపతి. ఈ గుడిలోని విగ్రహాన్ని ఏ శిల్పి చెక్కలేదు. తెల్లజిల్లేడు మొదలు పై స్వయంగా వెలసినప్పుడు దాన్ని ఇంకా పరమ పవిత్రంగా భావిస్తారు భక్తులు.

ఈ శ్వేతార్క గణపతిలో అస్పష్టత ఉండదు. కాజీపేట శ్వేతార్క మూలగణపతి తల, కళ్లు, తొండము, ఒకటి పొడుగ్గా మరొకటి విరిగినట్లుగా ఉండే రెండు దంతాలు, ఆసన భంగిమ, పాదాలు, మూషిక వాహనం.. ఇలా ప్రతిదీ స్పష్టంగా విఘ్నేశ్వరుని పోలి ఉంటుంది.

శ్వేతం అంటే తెలుపు, ఆర్కము అంటే జిల్లేడు, మూలము అనగా వేరు. నారదాది పురాణ గ్రంథాల్లో తెల్లజిల్లేడు వృక్షం పరిపూర్ణంగా వందేళ్ల పూర్తి చేసుకున్న తర్వాత ఆ వృక్ష మూలంలో గణపతి ఆకృతి ఏర్పడుతుందని చెప్పబడింది. శ్వేతార్క గణపతి గొప్పతనం, వైశిష్ట్యం గణపతి ఉపనిషత్‌లో తెలియచేసారు.

శ్వేతార్క లేదా తెల్ల జిల్లేడు వేళ్ల మీద గణపతి నివసిస్తాడు. ఈ వేళ్ల కొన్ని సార్లు ఆకృతిలో సైతం గణపతిని పోలి ఉంటాయి. అందుకే చాలామంది తెల్ల జిల్లేడును పరమ పవిత్రంగా భావించి, తులసి మొక్కలా ఇంట్లో నాటుతారు. శ్వేతార్క మొక్క కనుక ఉంటే ధనధాన్యాలు పుష్కలంగా లభిస్తా యట. ఆలోచనల్లో పరిపక్వత వస్తుందని, ఎవరైనా హాని తలపెట్టినా అలాంటివి దుష్ప్రభావం చూపకుండా, వారి ప్రయోగాలే నశిస్తాయని ప్రతీతి. కేవలం గరికతో మాత్రమే ప్రదక్షిణలు చేస్తూ సంకల్ప సిద్ధిని పొందుతూ అనేకమంది భక్తులకు అభయమిస్తూ సకల కార్యసిద్ధి నొసగే స్వామిగా వెలుగొందుతున్న ఈ శ్వేతార్క మూల గణపతి సర్వావయవ సంపూర్ణుడిగా ఎలాంటి చెక్కడాలు, మలచ డాలు లేకుండా స్పష్టంగా కళ్లు, నుదురు, దంతాలు, జ్ఞానదంతం, కాళ్లు, పాదాలు, చేతులు, తల్పం, సింహాసనం, మూషికం, మోదకాలతో ఆకృతిని పొంది దర్శనమిస్తున్నారు. ఈ శ్వేతార్క గణపతి తూర్పు ముఖంగా ఉండి ఈశాన్యం వైపుకు కైలాస స్థానాన్ని చూస్తున్నట్లుగా సమస్త వాస్తు దోష నివారకుడిగా ఉండటమే ఈ స్వామిలోని విశిష్టత. ఈ శ్వేతార్క గణపతి దేవాలయాన్ని దర్శించుకున్నవారి కోరికలు తప్పక నెరవేరుతాయని ప్రశస్తి. చదువు, ఉద్యోగం, పెళ్లి, పిల్లలు, ఆరోగ్య సమస్యలు, కాపురంలో కలతలు.. ఇలా అనేక సమస్యలతో ఈ గుడికి వచ్చి భక్తులు తమకు వెంటనే సత్ఫలితాలు చేకూరినట్లు చెప్తారు.

**ప్రతి నెల మొదటి మంగళవారం**
**ప్రత్యేక గణపతి హోమం, గరిక పూజలు**

విదేశీయులు సైతం ఈ మూర్తిని దర్శించాలని వస్తుంటారు. ఈ గుడిలో ప్రతి నెల మొదటి మంగళవారం ప్రత్యేక గణపతి హోమం, గరిక పూజలు నిర్వహిస్తారు.

ఉత్తర, దక్షిణ ప్రాంతాల్లో కనిపించేలా ఈ స్వామివారికి దేవాలయ నిర్మాణం చేసి, ఐదుగురు పీఠాధిపతుల సమక్షంలో పద్దెనిమిదిన్నర కిలోల వెండితో కవచాన్ని తయారు చేసి స్థిర ప్రతిష్ఠ చేసారు. మంగళవారంనాటి దర్శనం, ప్రదక్షిణలు చేయడం ఇక్కడి విశేషం. ఈ దేవాలయం మంగళవారాల్లో భక్తులతో కిక్కిరిసి ఉంటుంది. ప్రతి మంగళవారం గణపతి మూల మంత్ర సహితంగా మోదకాలతో గణపతి హోమం, రుద్రహవనం చేస్తారు.


**సీతారామ లక్ష్మణ, ఆంజనేయ ఆలయం**

కాజీపేటలోని రైల్వే కాంప్లెక్స్‌లో శ్వేతార్క గణపతి దేవాలయంతో పాటు సీతారామ లక్ష్మణ, ఆంజనేయ ఆలయం, పద్మావతీ వేంకటేశ్వరాలయం, అయ్యప్ప ఆలయం, సుబ్రహ్మణ్య స్వామి దేవాలయం, సాయిబాబా గుడి సైతం ఈ ప్రాంగణంలో ఉన్నాయి. దేవాలయ ప్రాంగణంలోకి అడుగు పెట్టగానే మరో ప్రపంచంలోకి వెళ్లినట్లు ఎంతో ప్రశాంతంగా ఉంటుంది.

**ఎలా వెళ్లాలి?:** శ్రీశ్వేతార్క మూల గణపతి దేవాలయం హైదరాబాద్‌కు 120 కి.మీ. దూరంలో వరంగల్ జిల్లాలోని కాజీపేటలో ఉంది. ❍




కబ్జా అయిన చెరువులన్నీ ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటే..ట్రాఫిక్ జామ్ లేకుండా ఎక్కడికక్కడ నిమజ్జనం సాఫీ గా అయిపోతుంది కదా అనిందాయ్....!?


మట్టి విగ్రహాలు ప్రతిష్ఠించి,అన్ని వర్గాలను కలుపుకుని, పర్యావరణ, శబ్ద కాలుష్యం, ట్రాఫిక్ కు ఇబ్బంది కలుగకుండా... ఉత్సవాలను నిర్వహించినందుకు...
2
1
3


ఇంట్లో పిల్లి ఉంది స్వామీ..మీరే వెళ్లండి!

# చవితి కా 'ర్టూన్స్'



సిద్ధి వినాయక దేవాలయం, ముంబై



చింతామణి గణపతి, ఉజ్జయిని